శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## జగనన్న సురక్ష కార్యక్రమాన్ని పరిశీలించిన డిపిఒ



**సంగం అక్టోబర్ 7ప్రభాతవార్త** సంగం మండలంలోని కొరిమెర్ల గ్రామంలో శనివారం నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని డిపిఒ సుష్మితారెడ్డి పరిశీలించారు. వైద్యశిబిరంలో ఏర్పాటు చేసిన హెల్ప్‌డెస్కులను పరిశీలించి వారికి పలు సూచనలు ఇచ్చారు .డాక్టర్లు ప్రజలకు అందిస్తున్న సేవలు పరిశీలించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు జగనన్న సురక్ష వైద్యశిబిరంలో స్పెషలిస్టు డాక్టర్లచే ప్రజలకు వైద్యసేవలు అందిస్తున్నట్లు తెలిపారు.ఈ కార ్యక్రమానికి ప్రజల నుండి మంచి స్పందన వచ్చిందని అన్నారు.ప్రతి ఒక్కరు ఆరోగ ్యశ్ర యాప్ డౌన్‌లోడు చేసుకోవాలని అన్నారు.ఈకార్యక్రమంలో తహసిల్దారు నాగరాజు, ఇఒపిఆర్‌డి రమేష్‌బాబు, పంచాయితీ కార్యదర్శులు డాక్టర్ శ్రీనివాసులురెడ్డి, వైసిపినాయకులుప్రసాద్‌రెడ్డి, కరిముల్లా, మల్లికార్జుననాయుడు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీమల్లికార్జునస్వామి కామాక్షితాయి శరన్నవరాత్రి కరపత్రాలు ఆవిష్కరించిన ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి



**బుచ్చి అక్టోబర్ 7 ప్రభాతవార్త** పవిత్రపుణ్యక్షేత్రమైన జొన్నవాడలోని శ్రీమల్లికార్జునస్వామి కామాక్షితాయి దసరా నవరాత్రులకు సంబందించి కరపత్రాలను కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి,జొన్నవాడ దేవస్దానం చైర్మన్ పుట్టా లక్ష్మీ సుబ్రమణ్యంనాయుడు, ఆలయ ఇఒ గిరికృష్ణా, చేతుల మీదుగా ఆవిష్కరించారు.శరన్నవరాత్రులలో అమ్మవారిని దర్శించుకొని స్వామి అమ్మవార్లకు కృఫకు పాత్రులు కావాలని పిలుపునిచ్చారు.ఈకార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ వీరిచలపతిరావు,జొన్నవాడ దేవస్దానం ట్రస్టుబోర్డు మెంబర్లు తిరుమూరు సుప్రజ, గుంటూరు వెంకటేశ్వర్లు, ఎక్స్ అఫిషియా మెంబర్ శ్రీశైలం శశిశేఖర్‌శర్మ తదితరులున్నారు.

## ఆర్మీలో చేరి దేశ సేవ చేయండి



**ముత్తుకూరు, అక్టోబర్7,ప్రభాతవార్త** నేటి విద్యార్థులు,యువకులు దేశ సేవ కోసం ఆర్మీలో చేరాల్సిన అవసరం ఎంతైనా ఉందని మేజర్ శ్వేత ఉపాధ్యాయ పేర్కొన్నారు.శనివారం కృష్ణపట్నం,ముత్తుకూరు,ఈపూరు వెంకన్నపాలెం,ఆదానీ విద్యామందిర్ ఉన్నత పాఠశాలల్లో ఆదాని ఫౌండేషన్ ఆధ్వర్యంలో సుమారు 800మంది విద్యార్థులు కలిసి ఆర్మీపై అవగాహన సదస్సు కల్పించారు.ఇండియన్ ఆర్మీ కెరీర్‌పై ఆమె విద్యార్థులకు వివరించారు.ఇండియన్ ఆర్మీలో ఉద్యోగ అవకాశాలు ఉన్నత చదువులు ఏ విధంగా ఉంటాయి వంటి వివరాలను ఉన్నత పాఠశాలల బాలబాలికలకు వివరించారు.ఆర్మీలో చేరేందుకు ప్రతి ఒక్కరూ ఆసక్తి చూపాలని ఆమో విద్యార్థులను కోరారు.ఇండియన్ ఆర్మీలో చేరిన తర్వాత కెరియర్ పరంగా ఎటువంటి అవకాశాలు ఉన్నత స్థాయిలు ఉంటాయో విద్యార్థులకు వివరించారు.ఈ కార్యక్రమంలో కల్నల్ గంగా సతీష్,అరుణ్,రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి ఇంటర్ పాస్ సర్టిఫికేట్స్ పంపిణీ



**నెల్లూరు,అక్టోబరు7 ప్రభాతవార్త-విద్య** 2023 మార్చి మరియు మే నెలల్లో నిర్వహించిన ఇంటర్ ద్వితీయ సంవత్సరం పబ్లిక్ పరీక్షల్లో ఉతీర్ణులైన విద్యార్థులకు నేటి నుండి పాస్ సర్టిఫికేట్స్ పంపిణీ చేయనునా న్నమని ఇంటర్‌బోర్డు ప్రాంతీయ పర్యవేక్షణ అధికారి డాక్టర్ ఆదూరు శ్రీనివాసులు తెలిపారు. శనివారం ఆయన ప్రభాతవార్తతో మాట్లాడారు. జిల్లాలోని అన్నీ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్ నేడు మధ్యాహ్నం 3 గంటలనుండి వారి వారి కళాశాలలకు సంభందించిన దృవీకరణ పత్రాలు తీసుకుని వచ్చి పాస్ సర్టిఫికేట్స్ తీసుకుని వెళ్లాలలని, అనంతరం వెంటనే విద్యార్థులకు అందజేయ్యాలని ఆదేశించారు. ఫీజుల నెపంతో విద్యార్థులకు సర్టిఫికేట్స్ ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేసే కళాశాలల యాజమాన్యాలపై చర్యలు తీసకుంటామని ఆయన హెచ్చరించారు.

## జగనన్న ఆరోగ్య సురక్షను తనిఖీ చేసిన అడిషనల్ డియంహెచ్ఓ

**అకిలివలస(రాపూరు),అక్టోబరు7ప్రభాతవార్త** రాపూరు మండలంలోని అకిలివలస గ్రామంలో శనివారం నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్నినెల్లూరు జిల్లా అడిషనల్ వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ ఖాధర్ వలి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగాఆయన జగనన్న సురక్ష క్యాంపు వద్ద ప్రజలకు అందిస్తున్న వైద్య సేవలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయనవైద్యులతో మాట్లాడుతూ శిభిరానికి వచ్చే ప్రతి ఒక్కరికి వైద్య పరిక్షలను నిర్వహించి మందులు పంపిణీ చేయాలనిమరింత నాణ్యమైన వైద్యం అవసరమయిన వారిని గుర్తించి జిల్లా ఆసుపత్రికి వైద్య సేవల నిమిత్తం సిఫారసు చేయాలని ఆదేశించారు. ఈయన వెంట వేపినాపి పిహెచ్‌సి వైద్యుడు డాక్టర్ సూర్య ధర్మేంద్ర, ఇతర వైద్యులు,వైద్యసిబ్బంది వున్నారు.

## జాతీయ ఉత్తమ ఉపాధ్యాయుడు భాస్కరరావుకు కలెక్టర్ అభినందన




**నెల్లూరు అర్బన్, అక్టోబరు 7, ప్రభాతవార్త** జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, నగరంలోని కొండాయపాలెంనగర పాలక సంస్థ సంస్థ ప్రాధమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మేకల భాస్కరరావును జిల్లా కలెక్టర్ ఎం.హరినారాయణన్‌ను అభినందించారు. కొండాయపాలెం నగర పాలక సంస్థ ప్రాధమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడుగా పనిచేస్తున్న మేకల భాస్కరరావు శనివారం క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. గత 23 సంవత్సరాలుగా అదే పాఠశాలలో పనిచేస్తూ పిల్లలచదువు, క్రమశిక్షణతో పాటు పాఠశాలను క్రమ పద్దతిలో నడిపిస్తున్నానని కలెక్టర్‌కు వివరించారు. రాష్ట్రపతి అందించిన బెస్ట్ టీచర్ అవార్డు మెమోంటోను కలెక్టర్‌కు చూపించారు. నిరుపేద కుటుంబంలో పుట్టినప్పటికి చిన్నతనంలోనే పోలియో మహమ్మారి కాటేసినా కుంగిపోని మనస్తత్వం సొంతం చేసుకున్న భాస్కర్‌రావు 23 ఏళ్లుగా ఎంతోమందిని ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దిన వైనం తెలుసుకున్న జిల్లా కలెక్టర్ అభినందించారు. కష్టాలను ఎదురీది విజయవంతమైన వారి జీవితం ఎంతోమంది దివ్యాంగులకు స్పూర్తిదాయకమని అన్నారు. భవిష్యత్తులో ఇంకా ఎంతో మంది పిల్లలను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలని కలెక్టర్ ఆయనను కోరారు. ఈ సందర్భంగా ఆయనకు లక్ష రూపాయల నగదు పురస్కారాన్ని కలెక్టర్ ప్రకటించారు. త్వరలో భాస్కరరావుకు చెక్కును అందజేస్తామని తెలిపారు.

## 9న రాష్ట్రస్థాయి ఫెన్సింగ్ పోటీల్లో పాల్గొనే జిల్లా జట్ల ఎంపికలు

**నెల్లూరు,అక్టోబరు8 ప్రభాతవార్త-విద్య** ఈనెల 14నుండి రెండు రోజులపాటూ తూర్పుగోదావరి జిల్లా కాకినాడలో నిర్వహించనున్న 10వ రాష్ట్రస్థాయి అంతర్‌జిల్లాల సీనియర్ మెన్,ఉమెన్ చాంఫియన్ షిప్, 7వ రాష్ట్రస్థాయి అంతర్ జిల్లాల యూత్ అండర్-23 మెన్,ఉమెన్ ఫెన్సింగ్ చాంఫియన్ షిప్‌లలో పాల్గొనే జిల్లా జట్ల ఎంపికలను ఈనెల 9న నగరంలోని స్థానిక ఏసీసుబ్బారెడ్డి క్రీడాప్రాంగణంలో నిర్వహించనున్నామని జిల్లా ఫెన్సింగ్ అసోసియేషన్ అధ్యక్షులు పి.వేణుగోపాల్‌రెడ్డి శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ ఎంపికల్లో పాల్గొన దలచిన వారు 9వ తేదీ మద్యాహ్నం 3 గంటలకు నిర్వహించే పోటీల్లో పాల్గొనాలని, మరిన్ని వివరాలకు 9866046081 నెంబర్‌కు కాల్ చేయ్యాలని ఆయన కోరారు.

# పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన మంత్రి కాకాణి



**పొదలకూరు అక్టోబర్ 7ప్రభాతవార్త** రాష్ట్ర వ్యవసాయశాఖామంత్రి కాకాణి గోవర్దన్‌రెడ్డి శనివారం పొదలకూరు పట్టణంలో పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంబోత్సవం చేశారు. తొలుత ఆయన పట్టణంలోని రాంనగర్ సెంటర్ సమీపంలో ఏర్పాటు చేసిన తన తండ్రి సీనియర్ రాజకీయనేత స్వర్గీయ కాకాణి రమణారెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం స్దానిక సామాజిక ఆరోగ్య కేంద్రం సమీపంలో ఆర్‌అండ్‌బి రోడ్డు నిర్మాణానికి శంకుస్దాపన చేశారు. సామాజిక ఆరోగ్య కేంద్రంలో దంత వైద్యానికి సంబందించిన పరికారలను ప్రారంబించారు.తదుపరి పట్టణంలోని ఏసి కాలనీలో 20 లక్షల రూపాయాలతో నేర్మించిన సిమెంట్ రోడ్లకుప్రారంభోత్సవం జరిపారు.అలాగే స్దానిక ప్రభుత్వ జూనియర్ కాలేజి సమీపంలో 40 లక్షల రూపాయాల వ్యయంతో నేర్మించిన సిమెంట్‌రోడ్లను సైడుకాలువలను ప్రారంబించారు. కాలేజిలో 22 లక్షల రూపాయాలతో మరమ్మత్తులు చేపట్టిన భవనాలకు ప్రారంబోత్సవం చేశారు. ఈకార్యక్రమంలో మండల ప్రజాప్రతినిదులు,వివిధ శాఖల అధికారులు వైకాపానాయకులు, కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

**పొదలకూరు డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయిస్తా**

పొదలకూరులో త్వరలో డిగ్రీ కళశాల ఏర్పాటు చేయిస్తానని రాష్ట్ర వ్యవసాయశాఖమంత్రి కాకాణి గోవర్దన్‌రెడ్డి పేర్కొన్నారు. పొదలకూరు పట్టణంలో శనివారం ఆయన వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంబోత్సవాలు శంకుస్దాపనలు జరిపారు.అనంతరం ఆయన మాట్లాడుతు తాను జడ్‌పిచైర్మన్‌గా ఉన్న సమయంలో 20 లక్షల రూపాయాల వ్యయంతోకళాశాలకు ప్రహారీ కట్టించినట్లు తెలిపారు.కళాశాల ఆవరణంలో వాకింగ్ ట్రాక్ కావాలని కోరుతున్నారని దీనిని కూడా ఏర్పాటు చేయిస్తానని తెలిపారు. పొదలకూరు సామాజిక ఆరోగ్య కేంద్రానికి పట్టణానికి చెందిన పొదలకూరు ఉపసర్పంచ్ వాకాటి శ్రీనివాసులురెడ్డి ఆయన సోదరుడు వాకాటి శివారెడ్డిలు తమ తండ్రి వాకాటి వెంకురెడ్డి జ్ఞాపకార్ధం దంత వైద్యానికి అవసరమైన పరికరాలు అందజేశారని తెలిపారు.పొదలకూరు సామాజిక ఆరోగ్యకేంద్రం కార్పోరేటు వైద్యశాలను తలపిస్తుందని అన్నారు.నెల్లూరుకి వెళ్లాల్సిన అవసరం లేకుండా అన్ని రకాల ఆపరేషన్లు ఇక్కడ చేస్తున్నారని వివరించారు.పంచాయితీలో 26కోట్ల రూపాయాలతో వివిధ అభివృద్ధి పనులు చేసినట్లు చెప్పారు.జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాలు చురుకుగా కొనసాగుతాయని తెలిపారు.

# సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనకు ప్రత్యేక దృష్టి సారించాలి



**నెల్లూరు అర్బన్, అక్టోబరు7, ప్రభాతవార్త** రాష్ట్ర ప్రభుత్వం నిర్ధేశించిన విధంగా సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనకు జిల్లా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కేఎస్ జవహర్‌రెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. శనివారం ఉదయం విజయవాడలోని సీఎస్ క్యాంపు కార్యాలయం నుండి సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు, జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం అమలు, ఆరోగ్యం, స్త్రీ శిశు సంక్షేమం, ప్రభుత్వ పథకాలు, బాల్య వివాహాల నిరోధక చర్యలు, పాఠశాల విద్య, స్కిల్ డవలప్‌మెంట్, హౌసింగ్, గ్రాస్ ఎన్‌రోల్‌మెంట్ రేషియో అమలు, మన ఒడి, నాడు-నేడు తదితర అంశాలపై రాష్ట్ర ప్రభుత్వం ప్రధాన కార్యదర్శి డాక్టర్ కేఎస్ జవహర్‌రెడ్డి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించి పలు సూచనలు, ఆదేశాలు ఇచ్చారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణం నుంచి జిల్లా కలెక్టర్ ఎం.హరినారాయణన్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ పెంచలయ్య, జిల్లా విద్యాశాఖాధికారి గంగా భవాని, సమగ్ర శిక్ష ఏపీసీ ఉషారాణి, ఐసీడీఎస్ పీడీ హేన సుజన, హౌసింగ్ పీడీ నాగరాజు, సీపీఓ రాజు, విద్యుత్ శాఖ ఎస్‌ఈ విజయన్ తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్‌రెడ్డి మాట్లాడుతూ సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనకు జిల్లా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. సుస్థిర అభివృద్ధి సాధనకు జిల్లా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.

సుస్థిర అభివృద్ధి లక్ష్యాలలో భాగంగా 10-19 వయస్సు గల పిల్లలకు, 15-49 వయస్సు గల గర్భిణీలకు ప్రతి నెల వైద్య పరీక్షలు జరపాలని, అలాగే గుర్తించిన రక్తహీనత వారికి ఐరన్ మాత్రలు, అదనపు పౌష్టికాహారం తప్పనిసరి అందేలా చర్యలు తీసుకోవడంతో పాటు సంబంధిత డేటాను ఎప్పటికప్పుడు అప్‌లోడ్ చేసేలా జిల్లా కలెక్టర్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. బరువు తక్కువ ఉన్న 5 సంవత్సరాల లోపు పిల్లలను గుర్తించి వారికి అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహారం అందేలా చర్యలు చేపట్టాలన్నారు. గ్రామీణ ప్రాంత పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించాలన్న లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష నిర్వహించనున్న నేపథ్యంలో సంబంధిత శాఖలన్నింటిని సమన్వయం చేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా అమలయ్యేలా జిల్లా కలెక్టర్లు ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. విద్యా శాఖకి సంబంధించి గ్రాస్‌ఎన్‌రోల్‌మెంట్ రేషియో నూటికి నూరుశాతం సాధించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

ఎంత మంది 10వ తరగతి ఉత్తీర్ణత సాధించారు. వారిలో ఎంత మంది విద్యార్థులు పై తరగతుల్లో చేరారు. ఎంత మంది డ్రాప్‌అవుట్ అయ్యారన్న విషయాలపై దృష్టి సారించి ఔట్ ఆఫ్ స్కూల్ చిల్డ్రన్‌ను మ్యాపింగ్ చేయాలని ప్రధాన కార్యదర్శి, జిల్లా కలెక్టర్లకు సూచించారు. గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు బాల్య వివాహాలను అరికట్టుటకు చర్యలు తీసుకోవాలన్నారు.

మన ఒడి, నాడు-నేడు కార్యక్రమం ద్వారా వివిధ పాఠశాల్లో చేపడుతున్న అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేసేలా జిల్లా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని, పనులకు సంబంధించి నిధులు అందుబాటులో ఉన్నప్పటికి ఈ వారం పనుల పురోగతి ఆశించినంత లేదని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అసంతృప్తిని వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని నాడు-నేడు పనులు సత్వరం పూర్తి చేయడంతో పాటు చేసిన పనులకు సంబంధించిన బిల్లులు ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేసేలా చర్యలు చేపట్టాలన్నారు.

# ఎన్నికల పక్రియలో బూత్‌లెవల్ అధికారులది కీలక పాత్ర




**నెల్లూరు అర్బన్, అక్టోబరు7, ప్రభాతవార్త** ఎన్నికల పక్రియలో బూత్‌లెవల్ అధికారులది కీలక పాత్ర అని, రాజ్యాంగం ద్వారా సంక్రమించిన బాధ్యతలను అంకితభావంతో నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ ఎం.హరినారాయణన్ పేర్కొన్నారు. శనివారం సాయంత్రం నగరంలోని కస్తూరిభా కళాక్షేత్రంలో నెల్లూరు సిటీ, నెల్లూరు రూరల్ నియోజకవర్గాలకు సంబంధించిన బీఎల్‌ఓలు, సూపర్‌వైజర్లు, ఏఈఆర్‌ఓ, ఈఆర్వోలకు నిర్వహించిన స్పెషల్ సమ్మరి రివిజన్-2024 వర్క్ షాపులో జిల్లా కలెక్టర్ పాల్గొని మార్గనిర్ధేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వార్డు, గ్రామ సచివాలయ ఉద్యోగులు నూతనంగా నియమించబడినందున వారికి ఎన్నికల ప్రక్రియలో అవగాహన కల్పించేందుకు ఇటువంటి వర్క్‌షాపులు నిర్వహిస్తున్నామన్నారు. ఉద్యోగులుగా ఎన్నికల క్రతువులోపాల్గొనడం గౌరవంగా భావించాలన్నారు. ఎన్నికల విధి నిర్వహణలో పాల్గొనే ప్రతి ఉద్యోగి భారత ఎన్నికల సంఘం కనుసన్నల్లో ఉంటారనే విషయం గమనించాలన్నారు. ఎన్నికల ప్రక్రియలో జరిగే చిన్న తప్పులు కూడా పెద్ద సంక్లిష్టతకు దారి తీస్తాయని, అందుకే ఎటువంటి తప్పులకు ఆస్కారమివ్వక, ఎవరి బాధ్యతలు వారు సంపూర్ణంగా నిర్వర్తించాలన్నారు. స్వచ్ఛంగా తయారైన ఓటరు జాబితా బీఎల్‌ఓల పనితీరుకు అద్దం పడుతుందన్నారు. ఇప్పటి వరకు వివిధ మార్గాల ద్వారా సేకరించిన సమాచారాన్ని క్రోడీకరించి, నిర్ధేశిత ప్రొఫార్మాల్లో పొందుపరిచేన తదుపరి పని సులభతరమవుతుందన్నారు. క్షేత్రస్థాయిలో ఎదురయ్యే ప్రతి సమస్యకు ఎన్నికల సంఘం నిబంధనల్లో పరిష్కారముందని, కావున ప్రతి ఉద్యోగి బీఎల్‌ఓ హేండ్ బుక్‌ను విధిగా చదవాలన్నారు. విధులలో నిర్లక్ష్యం వహించిన అధికారులపై తీవ్ర క్రమశిక్షణ చర్యలు ఉంటాయన్నారు. ఈ వర్క్‌షాపులో నెల్లూరు నగర పాలక సంస్థ కమీషనర్ వికాస్ మర్మత్, డీఆర్వో వెంకట నారాయణమ్మ, ఆర్డీఓ మలోల తదితరులు పాల్గొన్నారు.

# కొవ్వొత్తులు వెలిగించి నిరసన తెలుపుతున్న అబ్దుల్‌అజీజ్



**నెల్లూరు అక్టోబర్ 7, ప్రభాతవార్త-వైద్యం** తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంటు అధ్యక్షుడు షేక్ అబ్దుల్‌అజీజ్ చంద్రబాబు అరెస్టుకు నిరసనగా రాష్ట్ర పిలుపుమేరకు హరనాథపురంలోని ఆయన నివాసంలో కొవ్వొత్తుని వెలిగించి తన నిరసనను తెలిపారు. ఈ సందర్భంగా అజీజ్ మాట్లాడుతూ వైసీపీ, జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన నాటి నుండి రాష్ట్రం అంధకార బంధురమైందన్నారు. ఇందులో ఎలాంటి అబద్ధం లేదన్నారు. ప్రజలు ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకోవాలని కోరారు. స్కిల్‌డెవలప్‌మెంటులో ఎలాంటి అవినీతి చేయకపోయినా కావాలనే జగన్ చంద్రబాబునాయుడుని జైలుకు పంపిన దుర్మార్గుడన్నారు.

ప్రజులు నిజాలు తెలుసుకోవాలని, వైసీపి మంత్రులు, ఎమ్మెల్యేలు, నాయకులు, కార్యకర్తలు స్కిల్ డెవలప్‌మెంటులో చంద్రబాబు అవినీతికి పాల్పడాడని చెపుతున్న మాటలు ఎలాంటి నిజం లేదని, కుట్ర పూరితంగా ఆయనను జైలుకు పంపడం జరిగిందన్నారు. ఏది ఏమైనా చంద్రబాబు విడుదల అయ్యేంత వరకు ప్రతి పౌరుడు స్వచ్ఛంధంగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. అలాగే రానున్న 2024 సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీని తిరుగులేని మెజార్టీతో గెలిపిస్తేనే రాష్ట్రం అంధకారం నుండి బయట పడుతుందనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదన్నారు.

**రాష్ట్ర బీసీసెల్ ఉపాధ్యక్షుడు ధర్మవరం ఆధ్వర్యంలో**

నగరంలోని 47వ డివిజను పరిధిలోని గుప్తాపార్కు కూడలిలో, రాష్ట్ర బీసీసెల్ ఉపాధ్యక్షుడు ధర్మవరం సుబ్బారావు అధ్యక్షతన, ఆ డివిజను ఇన్‌చార్జ్ డాక్టర్ ధర్మవరం గణేష్‌కుమార్ ఆధ్వర్యంలో చంద్రబాబు అరెస్టుకు నిరసనగా శనివారం రాత్రి పార్కు సెంటర్లోని ప్రాంతం అంతా విద్యుత్ దీపాలను ఆపి కొవ్వొత్తులను వెలిగించి నిరసన తెలిపారు. అనంతరం సుబ్బారావు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా జగన్ పరిపాలనతో పేద, మధ్య తరగతి అనే తేడా లేకుండా ఆర్థికంగా అందరి బ్రతుకులు చితికిపోయాయన్నారు. ఆర్థిక ఇబ్బందుల నుండి బయట పడాలంటే చంద్రబాబు జైలు నుంచి విడుదలై సీఎం కావాలన్నారు.

**రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో**

నగరంలోని చిల్డ్రన్స్‌పార్కు సమీపంలో ఉన్న తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి ఆధ్వర్యంలో చంద్రబాబు అరెస్టుకు నిరసనగా కొవ్వొత్తులను వెలిగించి నిరసన తెలియచేశారు. ఈ సందర్భంగా రాక్షసుడైన జగన్‌మోహన్‌రెడ్డి కబంధహస్తాల నుండి రాష్ట్రాన్ని కాపాడుకోవాలంటే టీడీపీ అధికారంలోకి రావాలన్నారు. చంద్రబాబు జైలు నుంచి విడుదల అయ్యే వరకు నిరంతరం ప్రతి ఒక్కరు పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు.

**15వ డివిజనులో**

మాజీ కార్పొరేటర్ అంచూరి జానకి, అంచూరి శ్రీనివాసులునాయుడుల ఆధ్వర్యంలో రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు, మాజీమంత్రి పొంగూరు నారాయణ ఆదేశాలతో, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి సూచనలతో చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా తక్షణమే బాబుని విడుదల చేయాలంటూ కొవ్వొత్తులను వెలిగించి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ తడకపల్లి సుధారాణి, ఆకుల హనుమంతురావు, నరేంద్ర, దశరధరామయ్య, పార్థు, మాధవ్, శశిలు పాల్గొన్నారు. పనబాక భూలక్ష్మి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంటు మహిళా అధ్యక్షురాలు పనబాక భూలక్ష్మి ఆధ్వర్యంలో ఆమె నివాసంలో కొవ్వొత్తులను వెలిగించి చంద్రబాబుకు మద్దతుగాఇ నిరసన తెలిపారు.

## జగనన్న ఆరోగ్య సురక్ష పేద ప్రజలకు రక్ష



**చేజర్ల,అక్టోబర్7,(ప్రభాతవార్త):** జగనన్న సురక్ష పథకం పేద ప్రజల ఆరోగ్యానికి రక్షణగా నిలిచిందని మండల వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకుడు కొమ్మి సిద్దులు నాయుడు పేర్కొన్నారు. ఈసందర్భంగా మండలంలోని పెరుమాళ్ళపాడు గ్రామంలో ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో శనివారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం సిద్దుల నాయుడు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి రాష్ట్ర ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలనే ఉద్దేశంతో ఎంతో ప్రతిష్టాత్మకంగా జగనన్న ఆరోగ్య సురక్ష పథకం ప్రవేశపెట్టారని దీంతో ప్రజలందరికీ ఎంతో మేలు చేకూరుతుందన్నారు. మన గ్రామాలకే వైద్య నిపుణులు వచ్చి అన్ని రకాల జబ్బులకు పరిక్షలు నిర్వహించి అందరికి ఉచితంగా మందులు పంపిణీ చేయడం గొప్ప విషయమన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. బిపి , షుగర్ అన్ని రకాల మెడికల్ టెస్టులు నిర్వహించి వాటికి సంబంధించి మందులు పంపిణీ చేస్తున్నారన్నారు. ఈకార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు తలపనేని జయంతుబునాయుడు, వైద్యాధికారులు మెహతాజ్, వైద్య సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మట్టితో జగనన్న ఇండ్ల నిర్మాణం

## కలెక్టర్గారు పరిశీలించండంటు బిజెపి ఆందోళన

బుచ్చి అక్టోబర్ 7 ప్రభాతవార్త బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని కట్టుబడిపాళెం పంచాయితీ పరిధిలోని శ్రీపురందరపురం గ్రామంలో జగనన్నకాలనిలో ఒ కంపెనీ వేయడం ఇండ్ల గోడలను మట్టితో నిర్మాణం చేసిందని బిజెపి రూరల్ అధ్యక్షులు గండి రఘురామయ్య,బిజెపి ఓబీసి మోర్చ జిల్లా ప్రధానకార్యదర్శిక గంజం పెంచలప్రసాద్ నాయకులు ఆ కాలనిలో ఇండ్లను పరిశీలించిన అనంతరం మాట్లాడుతు నిరుపేదల సొంతింటి కలకు తూట్లు పొడిచారని విమర్శించారు. మట్టితో గోడలు కట్టి శ్లాబులు పోయడం ఏమిటని వారు ప్రశ్నించారు. హౌసింగ్ అధికారులు ఇంత జరుగుతున్నా ఎందుకు పట్టించుకోవడం లేదని వారు ప్రశ్నించారు. ఇండ్ల నిర్మాణాలు ఎక్కువ ముడుపులు ఇచ్చే కాంట్రాక్టర్లకు కట్టబెడుతున్నారని విమర్శించారు. తువ్వ మట్టితో ఇండ్ల నిర్మాణాలు చేసే అవి నిలబడతాయా అని వారు ప్రశ్నించారు.అమాయకపు ప్రజల జీవితాలతో చెలగాటమాడుతున్న ఆ కంపెనీపైన చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈకార్యక్రమంలో బిజెపి మండల ప్రధానకార్యదర్శి పెళ్ళూరు క్రిష్టారెడ్డి, ఉపాధ్యక్షులు కొప్పోలు మస్తానయ్య, మైనార్టీ మోర్చ మండల ప్రధానకార్యదర్శి షేక్.ఖాసిం సాహెబ్, యువమోర్చ మండల ఉపాధ్యక్షులు నిడిగల్లు శ్రీదర్,గంజం సునీల్, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి



**కావలి రూరల్, అక్టోబరు 7 ప్రభాతవార్త** ప్రతి పేద వాడికి వైద్య సదుపాయాన్ని అందించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రవేశపెట్టడం జరిగిందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కావలి పట్టణ 33వ వార్డు వైసిపి ఇన్చార్జ్, మాజీ కౌన్సిలర్ అమరా వేదగిరి సుబ్బరాయుడు గుప్తా తెలిపారు. కావలి 33వ వార్డులోని బృందావనం వీధి, చిత్తలూరి వారి వీధిలోని ప్రజలకు బిపి, షుగర్ తదితర పరీక్షలు జరిపి ఐరన్ మాత్రలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అమరా వేదగిరి సుబ్బరాయుడు గుప్తా మాట్లాడారు. కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్కుమార్రెడ్డి సూచనలతో వార్డు ప్రజలందరూ ఆరోగ్యంగా వుండాలనే లక్ష్యంతో వైద్య పరీక్షలు జరిపి ఎవరికైనా వ్యాధులు వుంటే గుర్తించి వారికి మెరుగైన వైద్యం అందించడం జరుగుతుందన్నారు. ఎన్నో సంక్షేమ పథకాలు అందిస్తున్న సియం జగన్మోహన్రెడ్డికి, ఈ పథకాలను కావలి నియోజకవర్గ ప్రజలకు చేరువ చేస్తున్న ఎమ్మెల్యే ప్రతాప్కుమార్రెడ్డికి అండగా వుండాలని కోరారు. సచివాలయ కన్వీనర్ పెసల వెంకటేశ్వర్లు, విఆర్వో, డేటా ఆపరేటర్లు, వాలంటీర్లు అబ్దుల్ రెహ్మాన్, మందా జగదీష్, కాసుల విజయ, ఆనాల కవిత, శిరీష,గృహ సారథులు గురజాల రవి, గురజాల వాణి, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## రికార్డుల నిర్వహణ పారదర్శకంగా ఉండాలి



**కోవూరు,అక్టోబర్7 ప్రభాతవార్త :** ప్రభుత్వం ఏ ఉద్దేశంతో సచివాలయ వ్యవస్థకు శ్రీకారం చుట్టిందో ఆ లక్ష్యం నెరవేరాలంటే సచివాలయాల్లో రికార్డు నిర్వహణ పారదర్శకంగా ఉండాలనికోవూరు తహసీల్దార్ పద్మజ తెలిపారు. కోవూరు మండలం పడుగుపాడు 3 సచివాలయాల ప్రాంతాలో శనివారం ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి సచివాలయ ఉద్యోగి విధి నిర్వహణలో అంకితభావం జవాబుదారీతనం తప్పక ఉండాలన్నారు. స్పందనలో వచ్చే అర్జీలకు ఎప్పటికప్పుడు ఆన్లైన్లో నమోదు చేయడమే కాకుండా వాటిని పరిష్కరించేలా ముందుకు సాగాలన్నారు. గ్రామ సచివాలయగ్రామ రెవెన్యూ అధికారు ఉన్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్ష పేదలకు వరం

**ముత్తుకూరు, అక్టోబర్7,ప్రభాతవార్త** జగనన్న ఆరోగ్య రక్ష పేదలకు వరంలాందని స్థానిక వైసిపి నాయకులు ఈపూరు కోటారెడ్డి,యువ నాయకులు జానకిరామ్రెడ్డి,సర్పంచ్ బత్తాని కనకయ్య అన్నారు.శనివారం మండలంలోని నేలటూరు సచివాలయంలో జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపును నిర్వహించారు.ఈ క్యాంపుకు మండల ఎంపీపీ గండవరం సుగుణ ముఖ్య అతిథులుగా హాజరైయ్యారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పేదలకు ఈ క్యాంపు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు.ప్రైవేటు ఆసుపత్రికి వెళ్లి దబ్బు దుబారా చేసుకోకుండా ఉండేందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమాన్ని రాష్ట్రం మొత్తం నిర్వహిస్తున్నారని అన్నారు.వాలంటీర్లందరూ ప్రతి ఇంటికి వెళ్లి ఇంట్లోని ఎవ్వైనా ఆరోగ్య సమస్యలు ఉన్నాయా అని తెలుసుకుని వారిని ఆరోగ్య సురక్ష క్యాంపు వద్దకు తీసుకుని వచ్చి ఉచితంగా పరీక్షలు చేయించిదగ్గరుండి మందులు అందించాలన్నారు.ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్మణ్కుమార్,పంచాయతీ కార్యదర్శి తులసి,అంగన్వాడీ సూపర్వైజర్ మంజుల,హెల్త్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో గుర్తుతెలియని వక్తులు సంచరిస్తుంటే సమాచారం ఇవ్వండి



**ముత్తుకూరు, అక్టోబర్7,ప్రభాతవార్త** మండలంలోని పంచాయతీల్లో గుర్తు తెలియని వ్యక్తులు ఎవరైనా సంచరిస్తుంటే వెంటనే సమాచారం ఇవ్వాలని ముత్తుకూరు ఎస్సై శివకృష్ణారెడ్డి తెలి పారు.శనివారం సాయంత్రం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ పంచాయతీల్లోని ఏ గ్రామంలోనైనా గుర్తుతెలియని వ్యక్తులు సంచరిస్తుంటే తమ దృష్టికి తీసుకురావాలని ఆయన అన్నారు. కృష్ణపట్నం పంచాయతీలో రామనగర్లో చిత్తు కాగితాలు ఏరుకునే వాళ్ళు అనుమానితులుగా కనిపించడంతో గ్రామస్తులు తమకు అప్పగించారని వారిని విచారిస్తే వారుచిత్తుకాగుతాలు ఏరుకునేవారుగా తేలిందన్నారు.సోషల్ మీడియాలో వస్తున్న వందతులను ఎవరు నమ్మవద్దని ఆయన తెలిపారు.

## నేడు తాడేపల్లిలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కమిటీ సమావేశం



**నెల్లూరుటౌన్, అక్టోబర్ 7, ప్రభాతవార్త:** ఈ నెల 8వ తేదీ ఆదివారం తాడేపల్లిలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కమిటీ సమావేశం జరుగుతుందని అధిక సంఖ్యలో సంఘ సభ్యులు పాల్గొని విజయవంతం చేయాల్సిందిగా జిల్లా అధ్యక్షులు పలమాల శ్రీహరి పిలుపునిచ్చారు. నెల్లూరు నగరంలోని కెవిఆర్ పెట్రోల్ బంకు ఎదురుగా ఉన్న కన్స్ట్రక్షన్ బిల్డింగ్ సమీపంలోని బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం నాయకులు పాల్గొని రాష్ట్ర కమిటీలో శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలోని బీసీల సమస్యలపై చర్చించాల్సిన పలు అంశాలపై సమీక్షించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కమిటీ విస్తృత సమావేశం ఈ నెల 8వ తేది ఆదివారం తాడేపల్లిలో జరగబోవు కార్యక్రమానికి జిల్లా బీసీ నాయకులు, సభ్యులు పాల్గొని బీసీల ఐక్యతను చాటాలని కోరారు. ఇటీవల లోక్ సభలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లో ఓబీసీ రిజిస్ట్రేషన్ శాతం ఎంతో ప్రకటించాలని, అలాగే బీహారీలో కులజనగణ చేసి బీసీలకు 63 శాతంగా ఉండడం చాలా హర్షదాయకమని, బీహారీ రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్లో కూడా కులజనగణ జరిపి తమ రిజర్వేషన్ ప్రకారం రాజ్యాధికారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. నెల్లూరు జిల్లా ప్రధాన కార్యదర్శి చిలకపాటి మాల్యాద్రి, మాజీ ఎమ్మెల్సీ బూదాటి రాధయ్య, ఎంప్లాయ్ అధ్యక్షులు సుంకు వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు శ్రీనివాసులు, కార్యదర్శి పుల్లయ్య, బీసీ యువజన అధ్యక్షులు పి.కిరణ్, కోవూరు నియోజకవర్గ అధ్యక్షులు సోమా గోపాల్, టౌన్ అధ్యక్షులు పులుసు వాసు, యువజన విభాగం ప్రతినిధులు మహేష్, వెంకటేశ్వర్లు, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

## కోనలో వైభవంగా నృసింహుని నిత్య కళ్యాణం

**పెంచలకోన(రాపూరు),అక్టోబరు7 ప్రభాతవార్త** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలో శనివారం శ్రీ పెనుశిల లక్ష్మీ నరసింహ స్వామి వారి కళ్యాణం వైభవంగానిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం స్వామి వారికి ప్రత్యేకంగా అబిషేకం నిర్వహించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఉదయం 9.30 గంటలకు స్వామి వారి ఆస్థాన మండపంలో స్వామి అమ్మవార్లను ప్రత్యేకంగా అలంకరించి వేదపండితులు, వేద మంత్రాలు, మంగళవాయిద్యాల మధ్య స్వామి వారి కళ్యాణాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. సాయంత్రం స్వామి వారిని ప్రత్యేకంగా ఆలంకరించి తిరుచ్చిపై వుంచి బోయిలు మొసుకుంటూ వచ్చి స్వామి వారి సహస్ర దీపాలంకరణమండపంలో వుంచి వేదపండితులు స్వామి వారికి ఊంజల్ సేవ నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు స్వామి వారినిదర్శించుకోని పూజలు నిర్వహించారు. పెద్ద ఎత్తున వచ్చిన భక్తులకు కావలసిన భోజన,వసతి ఏర్పాట్లను ఆలయ ఇఓ జనార్ధన్ రెడ్డి, ఇతర అధికారులు వర్యవేక్షించారు.

## చిరుధాన్యాలలో తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు



**రాపూరు, అక్టోబరు7ప్రభాతవార్త** తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు చిరుధాన్యాలలో లబిస్తాయని రాపూరు మండల జెసిఎస్ కన్వినర్ దందోలు లక్ష్మీనారాయణ రెడ్డి తెలిపారు. శనివారం రాపూరు మండలంలోని అకిలివలస గ్రామ సచివాలయం వద్ద నిర్వహించినజగనన్న సురక్ష కార్యక్రమంలో ఐసిడిఎస్ వారు ఏర్పాటు చేసిన ఫోషక విలువలు కలిగిన ఆహార పదార్థల ప్రదర్శనలోఆయన పాల్గోని సర్పంచ్ చెన్ను పెంచల రెడ్డితో కలసి చిన్న పిల్లల తల్లులకు అంగన్ వాడీ కేంద్రం వద్ద ప్రదర్శనగావుంచిన పోషక విలువలు కలిగిన ఆహారపదార్థాలను ఆందజేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అంగన్వాడీ కేంద్రాలలో గర్భవతులకు, బాలింతలకు,తల్లులకు మంచి పోషక విలువలు కలిగినఆహారాన్ని ఆందిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరు వారి చిన్నారులను అంగన్వాడీ కేంద్రాలకు పంపి మంచి పోషకవిలువలు కలిగిన ఆహారాన్ని ఆందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్ రాజ్యలక్ష్మి,వేపినాపిపిహెచ్సి వైద్యులు డాక్టర్ ప్రమీలా రాజకుమారి, డాక్టర్ సూర్య ధర్మేంద్ర,పలువురు అంగన్వాడీ కార్యకర్తలు,అశాలు, గర్భవతులు,బాలింతలు పాల్గోన్నారు.

## ప్రజలందరికి మెరుగైన వైద్యసేవలో జగనన్న ఆరోగ్య సురక్ష లక్ష్యం




**అకలివలస(రాపూరు),అక్టోబరు7ప్రభాతవార్త** రాష్టంలోని ప్రజలందరికి మెరుగైన వైద్యసేవలను ఆందించడమే జగనన్న ఆరోగ్య సురక్ష లక్ష్యమని రాపూరు అకలివలస సర్పంచ్ చెన్ను పెంచల రెడ్డి, తెలిపారు. శనివారం రాపూరు మండలంలోని అకిలివలస సచివాలయం పరిదిలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని మండల జెసిఎస్ కన్వినర్ దందోలు లక్ష్మీనారాయణ రెడ్డితో కలసి సర్పంచ్చెన్ను పెంచల రెడ్డి ప్రారంబించారు. ఈ వైద్యశిభిరంలో వేపినాపి పిహెచ్సి వైద్యులు డాక్టర్ సూర్యధర్మేంద్ర పాల్గోనిప్రజలకు వైద్య పరిక్షలు నిర్వహించి సర్పంచ్ చెన్ను పెంచల రెడ్డి, జెసిఎస్ కన్వినర్ దందోలు లక్ష్మీనారాయణ రెడ్డితో కలసి మందులు పంపిణీ చేశారు.ఈ సందర్బంగా ఏర్పాటు చేసిన సమావేశంల చెన్ను పెంచల రెడ్డి మాట్లాడుతూ రాష్టంలో ప్రజందరూ ఆరోగ్యంగా వుండాలన్న అశయంతో జగనన్న సురక్ష ద్వారా ప్రతి ఇంటికి వైద్యులు వెల్లి వారికి ఆరోగ్య పరిక్షలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అక్కడ వారు వైద్య సేవలు అవసరమైన వారిని గుర్తించి జగనన్న ఆరోగ్య సురక్ష శిభిరంలో వైద్యపరిక్షలను నిర్వహించి మందులుపంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. దీంతో పాటు మెరుగైన వైద్యం అవసరమైన వారిని గుర్తించి వారికి జిల్లా ఆసుపత్రిలలోవైద్య సేవలు అందేలా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో యంపీడీఓ అప్పాజీ,వేపినాపి ప్రాధమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ప్రమీలా రాజకుమారి,డాక్టర్ సూర్యధర్మేంద్ర,రాపూరు పంచాయితీ కార్యదర్శి సంకల కృష్ణ, సెచివాలయం సిబ్బంది, మహిళా పోలీసులు,వేపినాపి పిహెచ్సి ఆరోగ్య సిబ్బంది, ఆశాలు, గ్రామ వాలంటీర్లు పాల్గోన్నారు.

## కృష్ణా రివర్ మేనేజ్మెంట్ బోర్డును విజయవాడలోనే కొనసాగించాలి



**నెల్లూరు అక్టోబర్ 7, ప్రభాతవార్త-వైద్యం** కృష్ణా రివర్ మేనేజ్మెంటు బోర్డును విజయవాడలోనే కొనసాగించాలని ఇరిగేషన్ వినతిపత్రాన్ని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నమామి గంగే ప్రముఖ్ మిడతల రమేష్ డిమాండ చేశారు. శనివారం నగరంలోని హరనాథపురం సెంటర్లో ఉన్న ఇరిగేషన్ కార్యాలయంలో ఎస్ఈ చాంబర్లో ఎస్ఈ కృష్ణమోహన్కి కెఆర్ఎంబిని విజయవాడలోనే ఉంచాలని విజ్ఞప్తి చేశారు. మిడతల రమేష్ మాట్లాడుతూ కెఆర్ఎంబిని జగన్ సర్కారు విశాఖపట్నంకి తరలించడం అనాలోచిత చర్యన్నారు. కృష్ణానది జలాలతోపాటు తుంగభద్ర యాజమాన్యం బోర్డు, పెన్నానది యాజమాన్యం బోర్డులను పర్యవేక్షిస్తూ ఉందన్నారు. మూడు నదుల పరివాహక ప్రాంతానికి బయట దూరంగా విశాఖపట్నంలోకి కృష్ణానది యాజమాన్యం బోర్డును తరలిస్తే ఆ నదులు ఆయకట్టు రైతాంగానికి సంబంధించిన అధికారులకు రూరంగా తరలిపోతుందన్నారు. రాష్ట్ర పునర్విభజన చట్టం ప్రకారం విజయవాడలో ఏర్పడిన కృష్ణానది యాజమాన్య బోర్డును యధాతధంగా కొనసాగించాలని రమేష్ పేర్కొన్నారు.

## ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ జగనన్న లక్ష్యం



**సీతారామపురం అక్టోబర్ 7 ప్రభాతవార్త** సంపూర్ణ ఆరోగ్య రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ను ఉంచడానికి ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి లక్ష్యంగా పెట్టుకొని అడుగులు వేస్తు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని తహసిల్దారు ఎం.వి కె సుధాకర్రావు ,ఎంపిడిఒ రంగసుబ్బరాయుడు పేర్కు న్నారు .గురువారం మండలంలోని నెమళ్లదిన్నె సచివాలయంలో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాలో వారు మాట్లాడుతు రోగులకు చేస్తున్న వైద్యసేవలపై ఆరా తీశారు. పేదల ఆరోగ్యానికి భద్రత కల్పించాలని సంపూర్ణ ఆరోగ్యంతో ప్రజలకు ఆనందాన్ని అందించాలని గొప్ప సంకల్పంతో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రభుత్వం అమలు చేస్తుందని తెలిపారు.దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్రెడ్డి పేదలు ధనవంతులతో సమానంగా వైద్యసేవలు పొందేందుకు ఆరోగ్యశ్రీ పథకాన్ని రూపొందించారని ఆయన గుర్తు చేశారు.ఆరోగ్యశ్రీలో సుమారు 3 వేలకు పైగా వ్యాధులను చేర్చి పేదవారికి మరింత ఆరోగ్య భద్రత కల్పిస్తున్న ఘనత సిఎం వైఎస్ జగన్కే దక్కుతుందని కొనియాడారు.ఆరోగ్య సురక్షలో బాగంగా ప్రతి ఇంట్లోని కుటుంబసభ్యులకు అవసరమైన ఏడు రకాల పరీక్షలు చేసి వారి ఆరోగ్య సమస్యలను ముందుగానే గుర్తించి ఒక్కరూపాయి ఖర్చులేకుండా వైద్యసేవలు అందిస్తున్నారని వివరించారు.దేశ చరిత్రలో ఎక్కడ లేని విధంగా ప్రజలకు ఏమి అవసరమో ఆలోచిస్తు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తోకల రామచంద్ర, వైసిపినాయకులు పాలకొలను వెంకటరెడ్డి,వైద్యాధికారిణి ఏ స్వప్న,అధికారులు నాయకులు పాల్గోన్నారు.

## పేద ప్రజలకు సురక్షిత ఆరోగ్య సేవే జగనన్న ప్రభుత్వ లక్ష్యం



**ఇందుకూరుపేట, అక్టోబరు 7, ప్రభాతవార్త** మండలంలోని కుడితిపాలెం గ్రామంలో గ్రామ సర్పంచ్ నాయు డు సురేష్ ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతి ధులు మండల కన్వీనర్ కోఆపేటీవ్ బ్యాంకు చైర్మన్ మావులూరు శ్రీనివాసులురెడ్డి అన్నారు. ఈ సందర్భంగా వైద్య పరీక్షలను నిర్వహించి రోగుల బాగోగులు అడిగి తెలుసుకున్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యం దృష్ట్యా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం చేపట్టడం రాష్ట్ర ప్రజలు చేసుకున్న అదృష్టమన్నారు. అందరూ ఈ పథకాన్ని ఉపయోగించుకొని ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు.కుడితిపాలెం సీనియర్ నాయకులు టంగుటూరు రాఘవరెడ్డి, కుడితి పాలెం సర్పంచ్ నాయుడు సురేష్, వైస్ సర్పంచ్ సంజన్, దేవిరెడ్డి భానురెడ్డి, మేటా వెంకటరామిరెడ్డి, సిగ నం రవి, గొల్లపోతు నారాయణ, ఎల్లం శ్రీనివాసులురెడ్డి, అవల్ సుధాకర్, ఎంపీడీఓ నాగేంద్రబాబు, సచి వాలయ కన్వీనర్లు,గృహసారధులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, వైద్యసిబ్బంది,ప్రజలు పాల్గొన్నారు.

## చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా కొవ్వొత్తుల ర్యాలీ




**ఇందుకూరుపేట, అక్టోబరు 7, ప్రభాతవార్త** టీడీపీ జాతీయ నాయకులు నారా చంద్రబాబును అరెస్టు కారణంగా కొత్తూరు మైనార్టీ నేత ఎస్కే ఇంతియాజ్ ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో శాంతియుత ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా టీడీపీ మండల అధ్యక్షులు రావెళ్ల వీరేంద్రచౌదరి విచ్చేశారు. అనంతరం కొత్తూరు గ్రామస్తులతో కలిసి ఇందుకూరుపేట సినిమా హాల్ నుంచి కొత్తూరు వరకు మహిళలతో కలిసి కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ నాయకుడిని అన్యాయంగా అరెస్టు చేసిన రాష్ట్ర ప్రజల మద్దతు తమకు తమత నాయకులకు ఉందని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి యొక్క అహం చల్లార్చడానికి అన్యంపున్యం ఎరుగని తమ నాయకుడు నారా చంద్రబాబు నాయుడును అరెస్టు చేశారని వాపోయారు. తొందర్లోనే కడిగిన ముత్యంలా బయటకి తమ నాయకడు వస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.మునగాల రంగారావు, రామచంద్రయ్య, ఉదయ్ కుమార్, టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్షతో సంపూర్ణ ఆరోగ్యం



**సైదాపురం, అక్టోబరు 7, ప్రభాతవార్త** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్షతో ప్రజలందరికి సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని జిల్లా అడిషనల్ డీఎంహెచ్ఓ ఎస్కే ఖాదర్వలి తెలిపారు. మండల పరిధిలోని చాగణం గ్రామంలో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపు శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా ప్రతి ఒక్కరికి రూపాయి ఖర్చు లేకుండా సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని తెలిపారు. ఎంపీడీఓ మీసాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ చాగణం గ్రామ విలేజ్ క్లీనిక్ పరిధిలో ఉన్న సుమారు 424 మంది వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగిందని, వారిలో 70మందికి జగనన్న కంటి వెలుగు ద్వారా కంటి పరీక్షలు, 28మంది విద్యార్థులకు జనరల్ వైద్య పరీక్షలు నిర్వహించి, అదే విధంగా 20మంది గర్బిణీ, బాలింతలకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. అదే విధంగా బలహీనంగా ఉన్న చిన్న పిల్లలకు ఐసీడీఎస్ ప్రాజెక్టు ద్వారా ప్రొటీన్ ఫౌడర్, మిల్క్షేక్లను అందించడం జరిగిందని తెలిపారు. ఏవో పురుషొత్తం శివకుమార్, గ్రామ సర్పంచ్ ఇండ్లా పెంచలయ్య, నాయకులు కమలపూడి సుబ్బారెడ్డి, చంద్రారెడ్డి, వైద్యులు జనార్ధన్, శ్రావణి, ఐసీడీఎస్ సూపర్వైజర్ ధనమ్మ, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

## వైసీపీ అరాచక ప్రభుత్వానికి చరమగీతం




సైదాపురం, అక్టోబరు7, ప్రభాతవార్త రాష్ట్రంలో పరిపాలిస్తున్న వైసీపీ అరాచక ప్రభుత్వానికి ప్రజలు చరమగీతం పాడే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని వెంకటగిరి నియోజకవర్గ టీడీపీ నాయకులు డాక్టర్ బొలిగల మస్తాన్ యాదవ్ తెలిపారు. మండల కేంద్రమైన సైదాపురంలో టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడును అక్రమ అరెస్టు చేశారంటూ నిరసన తెలుపుతూ చేయి చేయి కలుపుదాం-చంద్రన్నకు మద్దతు పలుకుదాం అనే కార్యక్రమాన్ని శనివారం ఆయన నిర్వహించారు. ముందుగా మస్తాన్ యాదవ్ స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సమీపంలో ఉన్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్,ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రతి ఇంటికి వెళ్తూ చంద్రబాబును అక్రమ అరెస్టు చేశారంటూ ప్రజలకు వివరించారు. అనంతరం మాట్లాడుతూ రాష్టంలో వైసీపీ ప్రభుత్వంలో అరాచకాలు తప్ప అభివృద్ధి శూన్యమని తెలిపారు. రానున్న ఎన్నికల్లో ప్రజలు ఖచ్చితంగా బుద్ధి చెప్తారని తెలిపారు. అవినీతి అక్రమాల్లో ఎటువంటి మచ్చలేని నారా చంద్రబాబునాయుడును అన్యాయంగా అరెస్టు చేయడం దుర్మార్గమని అన్నారు. ఆయన కడిగిన ముత్యంలా త్వరలో బయటకు వస్తారని తెలిపారు. చంద్రబాబునాయుడుకు మంచి ఆరోగ్యం ప్రసాదించాలని ఇటీవల వెంకటగిరిలో చండీయాగం, ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగిందని మస్తాన్ యాదవ్ తెలిపారు. నాయకులు శ్రీనివాస్ చౌదరి, పార్టీ శ్రేణులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## పోషకాహారంతో తల్లిబిడ్డ సురక్షితం



**బుచ్చి అక్టోబర్ 7 ప్రభాతవార్త** పోషకాహారంతో తల్లిబిడ్డ క్షేమం అని సూపర్‌వైజర్ ఉమ సూచించారు. మండలంలోని పెనుబల్లి గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఏర్పాటు చేసిన పౌష్టికాహారం స్టాల్స్‌ను ఎంపిడిఒ పెంచలశ్యామ్, సర్పంచ్ ఓడా పెంచలయ్య సందర్శించారు. తల్లుకు పోషణ కలిగిన బియ్యం ప్యాకిట్లు కూడా అందిస్తున్నట్లు సూపర్‌వైజర్ తెలిపారు. బాలామృతం అందిస్తున్నట్లు చెప్పారు. అలాగే గర్భవతులకు ఎప్పటికప్పుడు పోషకాహారం అందిస్తు వారికి ఆరోగ్య విషయంపై సూచనలు ఇస్తున్నట్లు చెప్పారు. అంగన్‌వాడీ కార్యకర్తలు తయారు చేసిన పోషకాహారాన్ని రుచి చూసి అధికారులు వారిని ప్రశంసించారు. ఈకార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు ప్రభావతి, ఆదిశేషమ్మ, సుజాత, అమరసేన, మహిళాపోలీసులు,సచివాలయ సిబ్బంది,వాలింటర్లు పాల్గొన్నారు.

## గాయపడ్డ జనసేన కార్యకర్తకు 50 వేలు ఆర్థిక సహాయం



**బుచ్చి అక్టోబర్ 7 ప్రభాతవార్త** కార్యకర్తలకు అండగా నిలబడే పార్టీ జనసేన పార్టీ అని జనసేన పార్టీ జిల్లా అధ్యక్షు మనుక్రాంత్‌రెడ్డి తెలిపారు.బుచ్చిరెడ్డిపాళెం రాఘవరెడ్డి కాలనీలో గండికోట వెంకటేశ్వర్లు అనే జనసేన క్రియాశీలక కార్యకర్త సెంట్రిగ్ చేస్తు మూడంతస్తులపైనుండి పడిపోయాడు. అతనికి మనుక్రాంత్‌రెడ్డి 50 వేల రూపాయాల చెక్కు పవన్ కళ్యాణ అందచేయమన్నాడని చెప్పి వారికి 50 వేలు అందించారు.ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతు జనసేన పార్టీనాయకులకు,కార్యకర్తలకు పార్టీ అండగా వుంటుందనేందుకు ఇది నిదర్శనమని అన్నారు. జనసేన పార్టీ లో క్రియాశీలక సభ్యతం చేసిన వారికి దేశంలో ఏ పార్టీ చేయని విధంగా వారికి అండగా నిలుస్తుందని చెప్పారు. జనసేన పార్టీ నాయకుడు,లేదా కార్యకర్త ప్రమాదవశాత్తు మృతి చెందితే 5 లక్షలు,గాయపడితే మెడికల్ బిల్లు 50 వేలు ఇస్తుందని తెలిపారు. రాష్ట్రంలో జగన్ మో హన్‌రెడ్డి రాక్షసపాలన సాగుతుందని అన్నారు. ప్రజలు విద్యుత్ బిల్లులు కట్టలేక నానా అవస్థలు పడుతు న్నారని అన్నారు. జనసేన,టిడిపి కలిసి రానున్న ఎన్నికలలో పోటి చేస్తుందని జనసేన,టిడిపి కూటమి ప్రభు త్వాన్ని ఏర్పాటు చేస్తుందని ఆయన స్పష్టం చేశారు.ఈకార్యక్రమంలో జనసేన జిల్లా నాయకులు కొట్టే వెంకటేశ్వర్లు, మండల పార్టీ అధ్యక్షులు మాదవ్, సూరాయపాళెం పవన్, మున్వర్, సురేష్,అభి, నవీన్,సుమంత్, జనసైనికులు పాల్గొన్నారు.

## దొంగ ఓట్లతో గెలవాలనుకునే వారికి బుద్ధి చెబుతాం

**కావలి, అక్టోబరు 7 ప్రభాతవార్త** దొంగ ఓట్లతో గెలవాలనుకునే వారికి బుద్ధి చెబుతామని తెలుగుదేశం పార్టీ కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు తీవ్ర స్థాయిలో హెచ్చరికలు చేశారు. మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్ట్‌కు నిరసనగా కావలి టిడిపి కార్యాలయం వద్ద మాలేపాటి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రిలేనిరాహారదీక్షలు శనివారం నాటికి 22వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా మాలేపాటి మాట్లాడారు. కావలి నియోజకవర్గంలో 22 వేల 198 ఓట్లను తొలగించారని తెలిపారు. ప్రతి ఒక్కరు దీనిపై అవగాహన కలిగి వుండాలన్నారు. ఓటర్లను తొలగించే హక్కు వైసిపి నాయకులకు ఎవరు ఇచ్చారని ప్రశ్నించారు. ప్రస్తుతం ఓటర్ల జాబితాలో జరుగుతున్న అక్రమాలను కావలి నియోజకర్గ ప్రజలు గమనిస్తున్నారన్నారు. రాబోయే 2024 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని అఖండ మెజార్టీతో గెలిపించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. చంద్రబాబునాయుడుని 29 రోజులుగా జైలులో వుంచారన్నారు. కనీసం ఆయనకు జైలులో మంచి వసతులు కూడా కల్పించకుండా కక్ష సాధింపుతోనే ఈ ప్రభుత్వం వ్యవహరించడం దుర్మార్గమన్నారు. టిడిపి నాయకులు మన్నవ రవిచంద్ర, బొట్లగుంట శ్రీహరినాయుడు, ఏగూరు చంద్రశేఖర్, మంచాల ప్రసాద్, దావులూరు దేవకుమార్ తదితర టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కట్టమూరు రాంబాబు మృతదేహానికి నివాళులర్పించిన మాలేపాటి



**కావలి రూరల్, అక్టోబరు 7 ప్రభాతవార్త** కావలి పట్టణ 23వ వార్డు తెలుగుదేశం పార్టీ మహిళా విభాగం అధ్యక్షురాలు కట్టమూరు శ్రీదేవి భర్త కట్టమూరు రాంబాబు అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయాన్ని తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు శనివారం వారి నివాసానికి వెళ్లి రాంబాబు మృతదేహంపై పూలమాల వుంచి నివాళులర్పించారు. ఆయన మృతికి సంతాపం వ్యక్తం చేశారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సాను భూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాలేపాటితో పాటు వార్డు అధ్యక్షులు వర్దినేని వెంకటేశ్వర్లునాయుడు, ప్రధాన కార్యదర్శి గోసు రవియాదవ్, కార్యదర్శి అంబటి కిషోర్, తదితరులు వున్నారు.

## జనసేన పార్టీ వీరమహిళల ఆత్మీయ సమావేశం


**కావలి రూరల్, అక్టోబరు 7 ప్రభాతవార్త** జనసేన పార్టీలో నూతనంగా చేరిన వీర మహిళలతో శనివారం కావలి పట్టణంలోని జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన పార్టీ ఇన్‌చార్జ్ అళహరి సుధాకర్ ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అళహరి సుధాకర్ మాట్లాడారు. జనసేన పార్టీ అధ్యక్షులు పవన్‌కళ్యాణ్ ఎంతో ప్రతిష్టాత్మకంగా ఝాన్సీలక్ష్మీబాయి స్ఫూర్తితో పెట్టిన మహిళా విభాగం వీరమహిళ అని తెలిపారు. కావలి పట్టణంలోని వివిధ వార్డులలో నిర్వహించిన ఆత్మీయ సమావేశాలలో ఎందరో మహిళలు పార్టీ కండువ కప్పుకుని జనసేన పార్టీలో చేరడం జరిగిందన్నారు. వారితో సమావేశం నిర్వహించి పార్టీలో వీరమహిళల పాత్ర ఏ విధంగా వుంటుందో తెలియజేయడం జరిగిందన్నారు. రాష్ట్ర స్థాయిలో వీరమహిళలు పార్టీ కోసం చేస్తున్న పోరాటాన్ని తెలియజేశామన్నారు. కావలి పట్టణంలో ప్రత్యేకంగా రాష్ట్ర స్థాయి వీరమహిళల సమావేశం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జిల్లా కార్యదర్శి సమ్మను వెంకట సుబ్బయ్య, పట్టణ అధ్యక్షులు పొబ్బా సాయిలు నూతనంగా పార్టీలో చేరిన వీరమహిళలకు దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో వీరమహిళలు చంద్రకళ, మల్లవరపు భవాని, ప్రసన్న, షమీదా, గౌసిన్, కౌసర్, నాయకులు జానీ, రూరల్ మండల ఇన్‌చార్జ్ వెంకయ్య, రాజా, షమ్మి, కృష్ణయ్య, తదితర నాయకులు పాల్గొన్నారు.

## వైసీపీ నుంచి టీడీపీలోకి 40 కుటుంబాలు చేరిక



**కోవూరు,అక్టోబర్7 ప్రభాతవార్త :** కోవూరు మండలం మోడేగుంట గ్రామానికి చెందిన వైసీపీ వార్డు సభ్యులు కె. పెంచలమ్మ, టి. కాంతమ్మతో సహా 40 కుటుంబాల వారు మోడేగుంట టీడీపీ నాయకులు దాసరి మురళి, శ్రీధర్‌నాయుడు ఆధ్వర్యంలో కోవూరు టీడీపీ ఇన్‌చార్జి పోలంరెడ్డి దినేష్‌రెడ్డి సమక్షంలో వైసీపీకి గుడ్‌బై చెప్పి తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారందరినీ ఆహ్వానించి పార్టీ కండువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా దినేష్‌రెడ్డి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం చేపడుతున్న ప్రజా వ్యతిరేక విధానాలకు ఆవేదన చెంది ఎంతో మంది ఆ పార్టీని వీడేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. తెలుగుదేశం పార్టీపై నమ్మకంతో పార్టీలో చేరిన వారికి సముచితస్థానం కల్పించడమే కాకుండా వారందరినీ తమ కుటుంబ సభ్యులుగా భావించుకుంటామన్నారు. త్వరలో రాక్షస పాలనకు ప్రజలే తిప్పికొట్టే రోజులు దగ్గరలో ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు మల్లారెడ్డి, కృష్ణచైతన్య, శ్యామ్ సుందర్‌రెడ్డి, మల్లికార్జున, బాలరవి, నాటకరాణి వెంకట్, ఆత్మ మాజీ చైర్మన్ సుధాకర్‌రెడ్డి, లేగుంటపాడు గ్రామ సర్పంచ్ రాజగోపాల్‌రెడ్డి, మాజీ ఎంపీపీ శ్రీకర్‌రెడ్డి, రమణమ్మ, నేతలు వీరేంద్ర చౌదరి, శివప్రసాద్‌రెడ్డి, రవీంద్రరెడ్డి, మహేష్, సునీల్‌రెడ్డి, మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ పెంచలయ్య, చిన్నయ్య, గోవిందు, విజయ్‌బాబు, రమేష్ యాదవ్, మసూద్, టవికుమార్, ఫిరోజ్, తదితరులు ఉన్నారు.

## నాణ్యమైన వైద్య సేవలందించడమే ప్రభుత్వ లక్ష్యం



**దుత్తలూరు(వరికుంటపాడు),అక్టోబర్ 7,ప్రభాతవార్త :** ప్రజలందరికీ నాణ్యమైన వైద్య సేవలను అందించడమే ప్రభుత్వ లక్ష్యమనీ ఉదయగిరి నియోజకవర్గ సమన్వయకర్తమేకపాటి రాజగోపాల్ రెడ్డి అన్నారు.దుత్తలూరు మండల పరిధిలోని నందిపాడు గ్రామంలో సొసైటి అధ్యక్షుడు మండ్ల శ్రీనివాసులు(శివ) ఆధ్వర్యంలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి ముఖ్య అథిధిగా ఉదయగిరి నియోజకవర్గ సమన్వయ కర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా సంక్షేమ పాలన సాగుతుందన్నారు.ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించాలనే ముఖ్య ఉద్దేశంతోనే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు.ప్రతి పక్ష పార్టీలు జగన్ పరిపాలపై ఎన్నోన్నో అబద్దాలు చెప్తున్నారనీ,ఆ అబద్దాలను ప్రజలు నమ్మే పరిస్తితి లేదన్నారు.వైకాపా ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు ప్రజలందరికి తెలుసునన్నారు. 2024 లో జగన్ ఆశయం 175 సీట్లలో గెలవాలనీ అందుకు, గెలిపించి జగన్‌మోహన్‌రెడ్డి బహుమానం అందించాలనీ ప్రజలను కోరారు.అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన వివిధ రకాల స్టాల్స్‌ను పరిశీలించారు.వైద్యాధికారులతో ఏఏ రకాల వైద్య సేవలందిస్తున్నారో అడిగి తెలుసుకున్నారు.అనంతరం బిపి టెస్ట్ ను చేయించుకోని ,అందుతున్న వైద్య సేవలపై సంతృప్తి వ్యక్తం చేశారు. మండల కన్వీనర్ దొంతిరెడ్డి వాసుదేవరెడ్డి,ఎంపిడిఓ సాయి ప్రసాద్,వైద్యాధి. కారులు ఆయూబ్ అప్సర్,వనజ ,ఎంపిటీసీ సభ్యులు ఏస్తేరమ్మ,వెంకటేశ్వర్లు,భైరవరం మాజీ సర్పంచ్ లెక్కల పెద్ద మాలకొండారెడ్డి,జెసిఎస్ కన్వీనర్ ఎ.వెంకటేశ్వర్‌రెడ్డి,వివిధ గ్రామాల నేతలు తదితరులు పాల్గొన్నారు.

## గృహా నిర్మాణాలు వేగవంతంగా పూర్తి చేయండి



**వరికుంటపాడు,అక్టోబర్ 7,ప్రభాతవార్త :** జగనన్న లేఅవుట్ల లో జరుగుతున్న గృహా నిర్మాణాలను వేగవంతంగా పూర్తి చేయాలనీ హౌసింగ్ ఎఈ ఎబ్రాయిమ్ అన్నారు.మండలంలోని తూర్పు బోయమడు గుల, హుస్సేన్‌నగర్ గ్రామాల్లో జరుగుతున్న పనులను శనివారం ఎఈ ఎబ్రాయమ్ పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గృహా నిర్మాణాలు వేగవంతంగా పూర్తి చేసేలా చర్యలు చేపడుతున్నామన్నారు.అలాగే మండలంలో ప్రతి రోజు గృహా నిర్మాణాల పై ఇంజినీరింగ్ అసిస్టెంట్‌లతో సమీక్షలు నిర్వహిస్తున్నామనీ తెలిపారు.గృహా నిర్మాణాలు చేపట్టిన వారికి త్వరితిగతిన బిల్లులు అందిస్తున్నామన్నారు. హౌసింగ్ వర్కు ఇన్‌స్పెక్టర్ నాయబ్‌రసూల్,స్థానిక వైకాపా నేత దారపనేని చెన్నరాయుడు తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు వరం జగనన్న ఆరోగ్య సురక్ష పథకం



**వరికుంటపాడు,అక్టోబర్ 7,ప్రభాతవార్త :** పేదల పాలిట వరం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమము అనీ వరికుంటపాడు,జెడ్పిటీసి సభ్యుడు రావెళ్ళ నాగేంద్ర, సొసైటి అధ్యక్షుడు గుంటుపల్లి రామాంజ నే యులు ,మండల పార్టీ కన్వీనర్ అంద్రా బాలగురవారెడ్డి లు అన్నారు.శనివారం మండలంలోని విరువూరు గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష ప్రత్యేక క్యాంపును నిర్వహించారు.ఈ కార్యక్రమములో నేతలు మాట్లా డుతూ ప్రతి కుటుంబానికి ఆరోగ్య భరోసా కల్పించడానికే ప్రభుత్వం ఈ మహోత్తర కార్యక్రమానికి ముఖ్య మంత్రి జగన్ మోహన్‌రెడ్డి శ్రీకారం చుట్టారన్నారు.వైకాపా ప్రభుత్వం వైద్యా సేవలకు అత్యంత ప్రాధాన్యత కల్పిస్తుందన్నారు. ఈ కార్యక్రమములో వైస్ ఎంపీపీ దేవనబోయిన మధు,ఎంపిడిఓ శ్రీదేవి,ఎంఈఓ రమణయ్య,వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అద్భుత కార్యక్రమం జగనన్న ఆరోగ్య సురక్ష



**జలదంకి, అక్టోబర్7, ప్రభాతవార్త**ః మంచంలో వున్న అవ్వతాతలకు,ఖరీదైన జబ్బులకు వైద్యంచేయించుకోలేక కునారిల్లుతున్న రోగులకోసం మనముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన ఒక అద్భుత కార్యక్రమం జగనన్న ఆరోగ్యసురక్షని మండల వై.సి.పి నూతన కన్వీనర్ పాలవల్లి మాలకొండా కొనియాడారు.శనివారం జలదంకి మండలం కమ్మవారిపాళెంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు.స్తానిక సచివాలయ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన ఈక్యాంపుకు మాలకొండారెడ్డి హాజరయ్యారు.ఈసందర్భంగ ఏర్పాట్లు కన్సల్టేషన్ శిభిరాలు మందుల పంపిణి పరీక్షలు తదితరాలను ఎం.పి.డి.ఒ శ్రీధర్,ఎం.ఇ.ఒ శ్రీధర్,సర్పంచ్ తమ్మినేని సతీష్‌బాబు తదితర అదికారులతో పరిశీలించారు.వైద్యులతో మాట్లాడారు.శిబిరానికి విచ్చేసినరోగుల వివరాలను అడిగితెలుసుకున్నారు.ఐ.సి.డి.ఎస్ ఆద్వర్యంలో అంగన్‌వాడీ వర్కర్లు సిద్ధంచేసిన ఆహారాన్ని రుచిచూసి కమ్మనైన ఆహారం గర్బవతులకు,బాలింతలకు ఎంతో శక్తినిస్తుందని కొనియాడారు.సి.డి.పి.ఒ పద్మజాకుమారితో కలసి గర్బవతులకు బాలామృతాన్ని అందజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతు సి.ఎం జగన్‌మోహన్‌రెడ్డి నిత్యం ప్రజలకోసమే తపించే ఆలోచనలలో భాగమే ఈమెడికల్ క్యాంపని అన్నారు.తనను కన్వీనర్‌గా నియమించి ఉదయగిరి వై.సి.పి సమన్వయకర్త మేకపాటి రాజగోపాలరెడ్డి ఒక బృహత్తర భాధ్యతను అప్పజెప్పాడని ఆయన నమ్మకాన్ని వమ్ముచేయకుండ సరైన దిశలో పయనిస్తానని తెలియజేశాడు సర్పంచ్ తమ్మినేని సతీష్‌బాబు మాట్లాడుతు గ్రామంలో అందరికి వైద్యసేవలు అందించేవిదంగ తగుచర్యలు చేపడతామని స్పష్టంచేశారు.అవసరమైతే ఇక్కడికి రాలేనిరోగులను వెహికిల్ ఏర్పాటుచేసి రప్పిస్తామని ఎంత సమయమైనా వెచ్చించి వారికోసం కేటియిస్తామని అన్నారు.మాలకొండారెడ్డి మండల పగ్గాలు చేపట్టి మొదటిగ తమ గ్రామంలో ఏర్పాటుచేసిన ఒక మంచి కార్యక్రమంలో పాల్గొడం తమకెంతో సంతోష దాయకమాన్నరు.కన్వీనర్ ఎవరిని నియమిస్తే వారికి తమ సంపూర్ణ సహకారం అందించడమేనని నొక్కివక్కాణించారు.అనంతరం పాలవల్లిని,కృష్ణాపాడు వై.సి.పినేత డాకా గోపాల్‌రెడిని దుశ్శాలువాలతో సన్మానించి పుష్పగుచ్ఛాలను అందజేసి కృతజ్ఞతను చాటుకున్నారు.ఈకార్యక్రమంలో జలదంకి,గట్టుపల్లి ప్రాధమిక ఆరోగ్యకేంద్రాల వైద్యులు సిబ్బందితోపాటు పలువురు అదికారులు పాల్గొన్నారు.

## జలదంకిలో ఆయుష్మాన్‌మేళ



**జలదంకి, అక్టోబర్7, ప్రభాతవార్త**ః మండలకేంద్రమైన జలదంకిలో శనివారం ఆయుష్మాన్‌భవలో భాగంగ ఆయు ష్మాన్ మేళా వైద్యశిభిరం నిర్వహించారు.స్తానిక ఆర్.టి.సి బస్టాండ్ ఆవరణలో ఏర్పాటుచేసిన మేళాలో పలు వురు రోగులకు వైద్యపరీక్షలు చేసి ఉచిత మందులను అందజేశా రు .ఈశిభిరంలో జలదంకి ,సిద్దన కొండూరు ఆయుర్వేద వైద్యులు విజయకుమారి,రోహిణి సిబ్బంది పాల్గొన్నారు. ప్రతి శనివారం నిర్వహించే ఈక్యాంపులలో అందరికి ఆరోగ్యమే లక్ష్యంగా సేవలు అందజేస్తామని,గుర్తించిన రోగాల పేషంట్లను కావలి ఏరియావైద్యశాలకు రెఫర్‌చేస్తామని వైద్యులు తెలియజేశారు.

## గృహ లబ్ధిదారులకు రుణాలు అందించేలా చర్యలు



**కోవూరు,అక్టోబర్7 ప్రభాతవార్త :** కోవూరు మండలంలోని అన్ని గ్రామాల్లో జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణాలు మంజూరైన పొదుపు మహిళలకు రుణాలు అందించేలా వీవోఏలు ప్రత్యేక చొరవ తీసుకోవాలని ఎంపీడీవో శ్రీహరి అన్నారు. కోవూరులోని సంఘమిత్ర కార్యాలయ సమావేశ మందిరంలో శనివారం మండలంలోని అన్ని గ్రామాల వీవోఏలతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో సదుద్దేశంతో జగనన్న కాలనీల్లో పొదుపు మహిళల పేరిట ఇంటి నివేశన స్థలాలు అందజేయడం జరిగిందని, పొదుపు గ్రూపులో సభ్యురాలిగా ఉన్న ప్రతి మహిళకు సంఘమిత్ర ద్వారా రుణాలు అందించి నిర్మాణాలు మరింత వేగవంతం అయ్యేలా తగు చొరవ తీసుకోవాలన్నారు. అదేవిధంగా బ్యాంకుల ద్వారా తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించేలా పొదుపు గ్రూపుల్లో మరింత అవగాహన కల్పించాలన్నారు. ఈ సందర్భంగా వీవోఏ వారీగా జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణాలు మంజూరైన పొదుపు మహిళల వివరాలను ప్రత్యేకంగా సమీక్షించారు. ఈ కార్యక్రమంలో వెలుగు ఏపీఎం వెంకటస్వామి, సంఘమిత్ర కార్యదర్శి ధనమ్మ, సీసీలు రాజశేఖర్, రాము, సౌరీ, వసంత, తదితరులు ఉన్నారు.

## కుస్తీ యోధుడికి ఘన సన్మానం



**కోవూరు,అక్టోబర్7 ప్రభాతవార్త :** కోవూరు మండలం మోడేగుంట గ్రామానికి చెందిన ఎం. నరేంద్ర ఇటీవల ఢిల్లీలో జరిగిన జాతీయ స్థాయి పోటీలో అత్యంత ప్రతిభ కనబరిచి నవంబర్ నెలలో రష్యాలోని మాస్కోలో జరిగే జూనియర్ ప్రపంచ 54 కేజీల కుస్తీ పోటీలో పాల్గొంటున్నారు. ఈ నేపథ్యంలో వేగూరు అంబేద్కర్ యూత్‌కు చెందిన నిర్వాహకులు నరేంద్రను శాలువా, పూలమాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం వేగూరు పురవీధుల్లో నరేంద్రను అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో ఊరేగించారు. యూత్ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## డాక్టర్ రవిబాబుకు పదోన్నతి



**కోవూరు,అక్టోబర్7 ప్రభాతవార్త :** కోవూరు మండలం ఇనమడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యుడిగా పని చేస్తున్న డాక్టర్ రవిబాబుకు శనివారం కడప జిల్లా లెప్రసీ , ఎయిడ్స్, క్షయ వ్యాధి నియంత్రణ అధికారిగా పదోన్నతి లభించింది. ఈ మేరకు శనివారం ఆయన జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ పెంచలయ్యను శాలువా, బొకేతో సత్కరించారు.

## ప్రజల్లో స్పందన అపూర్వం



**కోవూరు,అక్టోబర్7 ప్రభాతవార్త :** కోవూరు మండలంలోని ఇనమడుగు చెర్లోపాలెం పంచాయతీలో శనివారం నిర్వహించిన ప్రతి అడుగు మీ కోసం కార్యక్రమం సందర్భంగా ప్రజల్లో స్పందన అపూర్వమని కోవూరు టీడీపీ ఇన్‌చార్జి పోలంరెడ్డి దినేష్‌రెడ్డి పేర్కొన్నారు. కోవూరు మండలం చెర్లోపాలెం పంచాయతీ, ఇనమడుగు పంచాయతీల్లో శనివారం ప్రతి అడుగు ప్రజల కోసం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎక్కడికి వెళ్లినా సమస్యలు వెల్లువెత్తుతున్నాయన్నారు. అసలు నియోజకవర్గంలో ఎమ్మెల్యే ఉన్నాడా అని ఈ సందర్భంగా ఆయన ప్రశ్నించారు. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో ఎటువంటి ఆధారాలు లేకపోయినా ప్రజల్లో తెలుగుదేశం పార్టీకి వస్తున్న ప్రజాధరణను చూసి తట్టుకోలేక ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుపై అక్రమ కేసులు బనాయించారన్నారు. కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డికి కళ్ల జబ్బు వచ్చిందని, వెంటనే ఆస్పత్రికి వెళ్లి పరీక్ష చేయించుకోవాలన్నారు. కరోనా సమయంలో తాము, తమ పార్టీ నాయకులు ప్రజల్లో ఉండి వారికి తమవంతుగా సహకరించామన్నారు. ఇవన్నీ తెలియక కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి ప్రతిపక్షాలపై అవాకులు చవాకులు మానుకోవాలన్నారు. అదేవిధంగా కోవూరు నియోజకవర్గంలో ప్రసన్నకుమార్‌రెడ్డి చేసిన అభివృద్ధి పనులపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అవినీతి పనులు మీరు చేసి ప్రతిపక్షాలపై విమర్శలు చేయడం ఎంతవరకు సబబన్నారు. రానున్నది తెలుగుదేశం ప్రభుత్వమేనని ఇప్పటికే ఆ విషయాన్ని ప్రజానీకం నిర్ణయించుకున్నారన్నారు. ఇప్పటికే కోవూరు నియోజకవర్గంలోని వైసీపీ నాయకులు పెన్నానది పొర్లుకట్టలను ధ్వంసం చేస్తున్నా అధికార యంత్రాంగంలో చీమ కుట్టినట్లుగా కూడా లేదన్నారు. గతంలో ఈ నేతలు చేసే నిర్వాకం వలనే పెన్నానది పొర్లుకట్ట తెగి పోతిరెడ్డిపాలెం, కోవూరు,పడుగుపాడు గ్రామాలు వరదనీటిలో మునిగిపోయినసంగతి మరిచి పోతే ఎలా అని ప్రశ్నించారు. మీ అవినీతి కార్యక్రమాలకు గుడ్‌బై చెప్పే రోజు దగ్గరలో ఉందన్నారు. ప్రభుత్వం ఎన్ని కుట్రలు చేసినా చంద్రబాబు నాయుడు కడిగిన ముత్యంలా బయటకు వస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

## రోడ్లు విస్తరణ పనులు వేగవంతం



కోవూరు,అక్టోబర్7 ప్రభాతవార్త : కోవూరు మం డలం ఇనమడుగు సెంటర్ నుంచి స్థానిక వెంక టేశ్వరపురం బ్రిడ్జి వరకు రోడ్ల విస్తరణ అభివృద్ధి పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. మాజీ మంత్రి అనిల్‌కుమార్ యాదవ్ కేంద్ర ప్రభు త్వంతో ప్రత్యేకంగా చర్చించి 72 కోట్ల రూపా యల నిధులను ఈ రోడ్ల విస్తరణ అభివృద్ధి పనులకు మంజూరు చేయించారు. కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి చొరవతో ఈ రోడ్ల అభివృద్ధి నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతు న్నాయి. ఇప్పటికే రోడ్డుకు ఇరువైపులా కాలువ నిర్మాణాలను శరవేగంగా కట్టేలా పనులు పొందిన కాంట్రాక్టర్ చొరవ తీసుకుంటున్నారు. దీంతో పాటు రోడ్డుకిరువైపులా సర్వీస్ రోడ్డు నిర్మాణ పనులు కూడా వేగంగా సాగుతున్నాయి. జనవరి లోగా ఈ నిర్మాణ పనులు పూర్తిచేసేలా కాంట్రాక్టర్ యుద్ధప్రాతిపదికన ఈ నిర్మాణ పనులు చేపట్టేలా చర్యలు తీసుకుంటున్నారు.

## కంటి వైద్యానికి ప్రత్యేక శిబిరం ఏర్పాటు చేయాలి

**కోవూరు,అక్టోబర్7 ప్రభాతవార్త :** కోవూరు మండలంలోని 16 సచివాలయాల పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాలను ఈ నెలాఖరు వరకు ఏర్పాటు చేసేలా ఇప్పటికే మండలస్థాయి అధికారులు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించారు. ఈ జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో ఇద్దరు స్పెషలిస్ట్ వైద్యులు, ఇద్దరు జనరల్ ఫిజీషియన్స్, ఆప్తమాలజిస్ట్ ద్వారా పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఇప్పటివరకు మండలంలో పడుగుపాడు, మోడేగుంట, వేగూరు, పడుగుపాడు మూడవ సచివాలయం పరిధిలో ఈ ఆరోగ్య శిబిరాలు పూర్తిచేయడం జరిగింది. ప్రతి సచివాలయం పరిధిలో కంటి పరీక్షలకు అధిక సంఖ్యలో ప్రజలు హాజరవుతున్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రతి సచివాలయ పరిధిలో రానున్న రోజుల్లో ప్రత్యేకంగా కంటి వైద్యానికి ప్రత్యేక శిబిరాలను ఏర్పాటు చేయాలని మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు, జిల్లా స్థాయి అధికారులు కోరుతున్నారు. దీంతో పాటు ఆర్థోపెడిక్ సమస్యలు కూడా ఎక్కువగా ఉన్నాయని, దీనికి సంబంధించిన వైద్యుడిని ఏర్పాటు చేస్తే బాగుంటుందని ఇటీవల గ్రామస్తులు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఈ విషయాన్ని కూడా జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని కోవూరు ఎంపీడీవో శ్రీహరి తెలియజేశారు.

## జగనన్న ఆరోగ్య సురక్ష అద్భుతమైన పథకం



**బుచ్చి అక్టోబర్ 7 ప్రభాతవార్త** బుచ్చిరెడిపాళెం మండలంలోని పెనుబల్లి గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని సర్పంచ్ ఓడాపెంచలయ్య అద్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని నుడా ఇసి బాపిరెడ్డి సందర్శించారు. ఈసందర్బంగా ఆయన జగనన్న సురక్ష జరుగుతన్న తీరుతెన్నెలు పరిశీలించారు.ప్రతి ఒక్కరు ఆరోగ్యశ్రీయాప్ డౌన్‌లోడు చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమం చాలా అద్భుతమైనదని దీనిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అనంతరం వైసిపి నాయకులు గ్రామ సర్పంచ్ ఓడా పెంచలయ్య మాట్లాడుతు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం చాలా అద్భుతమైనదని అన్నారు. బడుగు బలహీన వర్గాలు అయిన చాలా మందికి, ఒంటిరిగా ఉంటున్న మహిళలకు ఆరోగ్యాన్ని కాపాడుకునే గొప్ప అవకాశమని తెలిపారు. ముందుగా వైద్యసిబ్బంది,వాలింటర్లు ప్రతి ఇంటిని సందర్శించి కుటుంబంలోని ప్రతి ఒక్కరు ఆరోగ్య సమాచారాన్ని సేకరించి అనారోగ్య కారణాలతో బాదపడుతున్నవారికి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో స్పెష్పలిస్టులచేత చేత నాణ్యమైన వైద్యాన్ని అందించడమే కాకుండా ,వారికి ఉచితంగా మందులు పంపిణి చేయడం జరుగుతుందని తెలిపారు. అవసరమైన వారికి కార్పోరేట్ వైద్యం కూడా ఆరోగ్య శ్రీద్వారా అందించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ పెంచలశ్యామ్,పంచాయితీరాజ్ ఏఇ శ్రీనివాసులురెడ్డి, మెడికల్ ఆఫీసర్ అహ్మద్‌భాషా, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ ఉమ, పంచాయితీరాజ్ ఏఇ శ్రీనివాసులరెడ్డి,ఇఒపిఆర్‌డి రాంమోహన్,మహిళా పోలీసులు, సచివాలయ సిబ్బంది,వాలిం టర్లు,వై ద్యసిబ్బంది పెద్దఎత్తున గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పేదలకు వరం జగనన్న ఆరోగ్య సురక్ష



**బిట్రగుంట, అక్టోబరు 7 ప్రభాతవార్త** పేదలకు వరం జగనన్న ఆరోగ్య సురక్ష అని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు.బోగోలు మండలం ముంగమూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శని వారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించి ఆయన మాట్లాడారు. దేశంలో ఏ రాష్ట్రంలో కూ డా ఎన్నడూ లేని విధంగా 45 రోజుల పాటు గ్రామీణ ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవల్ని అందించాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి వినూత్న పథకాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ముందస్తుగా వాలంటీర్లు, ఆరోగ్య సిబ్బంది ప్రతి ఇంటికి వెళ్లి వారికున్న అనారోగ్య సమ స్యలను గుర్తించి ప్రత్యేక శిబిరం ద్వారా ప్రత్యేక వైద్య నిపుణులతో వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత నవరత్నాలతో ప్రజలందరికి లబ్ధిచేకూరేలా ఎన్నో కార్యక్రమాల్ని ప్రభుత్వం చేపట్టడం జరిగిందన్నారు. కావలి నియోజకవర్గంలో ఒక పక్క రామాయపట్నం పోర్టు, జువ్వలదిన్నె షిపింగ్ హార్బర్ పనులు పూర్తవుతున్నట్లు తెలిపారు. వైద్య పరంగా కావలి ఏరియా వైద్యశాల, అల్లూరు ప్రభుత్వ ఆసుపత్రిలను విస్తరించి అన్ని రకాల వైద్య సదుపాయాల్ని కల్పిస్తున్నట్లు తెలిపారు. ఓ వైపు రాష్ట్ర ప్రభుత్వం అన్ని సంక్షేమ పథకాలు అమలు చేస్తుంటే గత ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు స్కిల్ డెవలప్‌మెంట్ కేసుల్లో నిధులను పక్క దారిపట్టించి జైలు పాలయ్యాడన్నారు. అంతకుముందు ఎమ్మెల్యే ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి విచ్చేసిన ప్రజల ఆరోగ్య క్షేమ సమాచారాన్ని తెలుసుకున్నారు. గ్రామంలో రైతులకు రీసర్వే తర్వాత పట్టాదార్ పాసు పుస్తకాలను పంపిణీ చేయడంతో పాటు బాలింతలకు పౌష్టికాహారాన్ని అందించారు. ఎంపిడివో అమ్మిశెట్టి వెంకట సుబ్బారావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో తహశీల్దార్ పసుపులేటి హేమంత్‌కుమార్, మండల వైసిపి అధ్యక్షుడు మద్దిబోయిన వీరరఘు, జెడ్పీటీసీ మద్దిబోయిన కీర్తన, ఎంపిపి మేకల సుజాత, గ్రామ సర్పంచ్ సుప్రజ, వైసిపి నేతలు పర్రి అంకులయ్య, మేకల శ్రీనివాసులు, రావి వినోద్, ఎంపిటిసి సభ్యుడు ఎ.కె.సుందర్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని తనిఖీ చేసిన ఆర్డీవో



**బిట్రగుంట, అక్టోబరు 7 ప్రభాతవార్త** బోగోలు మండలం ముంగమూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని కావలి ఆర్డీవో శీనానాయక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా వైద్య సేవలు అందుతున్న తీరు పట్ల ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం సందర్భంగా ఏర్పాటు చేసిన వివిధ స్టాల్స్‌ను కూడా పరిశీలించారు. ఆయన వెంట తహశీల్దార్ పసుపులేటి హేమంత్‌కుమార్, ఎండివో అమ్మిశెట్టి వెంకట సుబ్బారావు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## తల్లులకు గర్బవతులకు వైఎస్ఆర్ కిట్లు పంపిణి



**బుచ్చి అక్టోబర్ 7ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీలోని రామకృష్ణానగర్‌లో అంగన్‌వా డీకేంద్రంలో కౌన్సిలర్ కంటా అనంతమ్మ పౌష్టి కాహారం గురించి తెలియజేశారు. గర్బ వతు లు,బాలిం తలు,చిన్నపిల్లలు తప్ప కుండా పౌష్టికారాన్ని తీసుకోవాలని సూచించారు. గర్బవతులకు వైఎస్ఆర్ కిట్లు బియ్యం,నూనె పంపిణి చేశారు. బాలామృతం కూడా పంపిణి చేశారు. ప్రభుత్వం ఐసిడిఎస్ ప్రాజక్టు ద్వారా తల్లులు,గర్బవతులు అందరు ఆరోగ్యంగా ఉండాలని చూస్తుందని దీనిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఈకార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్త డి.కవిత, ఆశావర్కర్ సిహెచ్ శిరిషా,తల్లులు,గర్బవతులు పాల్గొన్నారు.

## ఆరోగ్యశ్రీ యాప్ ప్రతి మొబైల్‌లో ఉండాలి

### - నుడా వైస్ ఛైర్మన్ బాపిరెడ్డి



**బుచ్చి అక్టోబర్ 7 ప్రభాతవార్త** ఆరోగ్య ఆశరా, ఆరోగ్యశ్రీ యాప్‌లను ప్రతి మొబైల్‌లో తప్పకుండా ఇన్‌స్టాల్ చేయాలని నుడా వైస్‌ఛైర్మన్,కోవూరు నియోజకవర్గ ప్రత్యేకాధికారి బాపిరెడ్డి సూచించారు.బుచ్చిరెడ్డిపాళెం నగర పంచాయితీ పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్షా ఫ్రీ సర్వే కార్యక్రమాన్ని పరిశీలించిన సందర్బంగా ఆయన కమీషనర్ చంద్రశేఖర్‌రెడ్డికి పలు సూచనలు చేశారు. జగనన్న ఆరోగ్య సురక్షా కార్యక్రమం క్షేత్రస్దాయిలో నూరు శాతం పూర్తి చేయాలని చెప్పారు.సచివాలయ సిబ్బంది, వాలింటర్లు పాల్గొన్నారు.

## జనసేన రాష్ట్రనాయకులు నాగబాబు జిల్లా పర్యటన వాయిదా

**నెల్లూరు,అక్టోబరు7 ప్రభాతవార్త-విద్య** జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి కొణిదల నాగబాబు రెండు రోజుల జిల్లా పర్యటన వాయిదా పటిందని ఆపార్టీ నగర అధ్యక్షులు దుగ్గిశెట్టి సుజయ్‌బాబు తెలిపారు. శనివారం ఆయన ప్రభాతవార్తతో మాట్లాడారు. నిర్ణీత షెడ్యూల్ ప్రకారం నేడు, రేపు రెండు రోజులపాటూ ఉ మ్మడి నెల్లూరుజిల్లాలోని నియోజకవర్గాల్లోని ముఖ్య నేతలు, కార్యకర్తలు, మెగా అభిమానులు, చిరంజీవియువత సభ్యులతో సమీక్షలు జరగాల్సి ఉంద న్నారు. కానీ 9న తమ పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్‌తో రాష్ట్రంలోని అన్నీ జిల్లా ల ముఖ్యనేతలు, సమన్వయ కర్తలతో సమావేశం నిర్వహించనున్న తరుణంలో జిల్లాలో జరగాల్సిన నాగబాబు పర్యటన వాయిదా వేయటం జరిగిందన్నారు. పార్టీ అధినాయకత్వం ఆదేశాల ప్రకారం నూతన తేదీలను త్వరలోనే ప్రకటిస్తామన్నారు.

## అక్కమ్మ బావిలో గుర్తు తెలియని యువకుడి మృతదేహం



**కావలి, అక్టోబరు 7 ప్రభాతవార్త** కావలి పాతవూరులోని అక్కమ్మ బావిలో గుర్తు తెలియని యువకుడి మృతదేహాన్ని స్థానికులు గుర్తించారు. ఈ సమాచారాన్ని తెలుసుకున్న కావలి మున్సిపల్ కమిషనర్ కిరణ్, వన్ టౌన్ ఎస్ జమావలి తన సిబ్బందితో సంఘటన ప్రదేశాన్ని పరిశీలించారు. కాగా మృతుడు గుమ్మడి శ్రీకాంత్‌గా గుర్తించారు. స్థానికుల సమాచారం మేరకు మృతుడు శ్రీకాంత్ ఆటో నడుపుకుంటూ జీవనం సాగించే వాడని తెలిపారు. బావిలో దూకి ఎందుకు ఆత్మహత్య చేసుకున్నాడో తెలియడం లేదని స్థానికులు చెబుతు న్నారు.మృతుడు బావి మీద కూర్చొని వుండగా ప్రమాదవశాత్తు బావిలో పడిపోయి మృతి చెంది వుండవచ్చునన్న దానిపై వన్‌టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## చంద్రబాబునాయుడు క్లీన్ చిట్‌తో బయటకు రాబోతున్నారు

### -పోలంరెడ్డి దినేష్‌రెడ్డి




**బుచ్చి అక్టోబర్ 7 ప్రభాతవార్త** మొదటి 370 కోట్లు,తరువాత 270 కోట్లు, తరువాత 70 కోట్లు,తరువాత 7 కోట్లు అంటు చంద్రబాబునాయుడు స్కాం విలువ రోజురోజుకి తగ్గిస్తున్నారని కోవూరు నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జి పోలంరెడ్డి దినేష్‌రెడ్డి విమర్శించారు. బుచ్చిరెడ్డిపాళెం టిడిపి నాయకులు బ్లాక్ కండువాలు వేసుకొని చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు నిరసన కార్యక్రమంలో పాల్గోన్న సందర్బంగా ఆయన మాట్లాడుతు ఈనెల 9 వ తేది చంద్రబాబునాయుడు విడుదల కానున్నారని తెలిపారు. జగన్‌మోహన్‌రెడ్డి తండ్రి అధికారాన్ని అడ్డుపెట్టుకొని ప్యాక్టరీలు స్దాపించాడు, అనేక స్కాంలలోపాత్ర ఉన్న వ్యక్తి జగన్‌మోహన్‌రెడ్డి అని విమర్శించారు.చంద్రబాబునాయుడ్ని ప్రపంచ వ్యాప్తంగా అభివృద్ధి స్ఫూర్తి ప్రధాత అని కొనియాడుతున్నారని ఆయన స్పష్టం చేశారు. చంద్రబాబునాయుడ్ని అరెస్టు చేసే సమయంలో ఎందుకు అరెస్టు చేస్తున్నారో చెప్ప కుండా అక్రమ అరెస్టు చేశారని ఆయన స్పష్టం చేశారు. చంద్రబాబునాయుడు అరెస్టు అయినప్పటి నుండి అనేక రకాలుగా నిరసన కార్యక్రమాలు చేసినట్లు ఆయన తెలిపారు. ప్రజలందరు కూడా జరుగుతున్న పరిణామాలు క్షుణంగా పరిశీలిస్తున్నారని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి తగిన గుణపాఠం చెబుతారని అన్నారు.ఈకార్యక్రమంలో జిల్లా రైతు విభాగం అద్యక్షులు నెల్లూరు ప్రభాకర్‌రెడ్డి,మండల పార్టీ అద్యక్షులు ఎంవి శేషయ్య, బత్తల హరికృష్ణ, వింజం రామానాయుడు, తాళ్ల నరసింహస్వామి,బండ్లకొండయ్య, మైనార్టీనాయకులు సర్దార్, అక్తర్ దుగ్గిశెట్టి హరినాద్,నియోజవర్గ క్రిష్టయన్ సెల్ అద్యక్షులు ఉసురుపాటి ప్రసాద్, దశంద్,వల్లూరు శ్రీనివాసులు,కౌన్సిలర్ వైష్ణవి,మాలా ్యద్రి,సాయి ,సొల్లేటిప్రభాకర్,బండారు వేణు, తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబునాయుడు అరెస్ట్‌కు నిరసనగా కొవ్వొత్తుల ప్రదర్శన

**మనుబోలు,అక్టోబర్7,ప్రభాతవార్త:** మండలకేంద్రమైన మనుబోలులో శనివారం సాయంత్రం చంద్రబాబునాయుడి అరెస్ట్‌కు నిరసనగ తెలుగుదేశంపార్టీ నాయకులు కొవ్వొత్తులతో నిరసన ప్రదర్శన చేశారు.మాజీ మంత్రివర్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు మండలంలో పలుచోట్ల కొవ్వొత్తుల ప్రదర్శన చేశారు.ఈసందర్బంగ మనుబోలులో రెండు చోట్ల ఈప్రదర్శన చేశారు.పచ్చిపాల రామిరెడ్డి నివాసం ముందు ఆయన ఆద్వర్యంలో ఆపార్టీ నాయకులు కొవ్వొత్తులు వెలిగించారు.ఈసందర్బంగ ఎస్.సి ఎల్ నాయకుడు రాయపాటి కిరణ్‌కుమార్‌చంద్రబాబునాయుడు అరెస్ట్‌నుఖండించారు సాని వెంకటరమణయ్య నివాసంవద్ద చేరెడ్డి కోదండరామిరెడ్డి,ఉడతా విజయ్,శివుడురాజాగౌడ్,కొవ్వొత్తుల ప్రదర్శనలో పాల్గొన్నా రు.పచ్చిపాల రామిరెడ్డి వెంట కలికి రమేష్‌రెడ్డి,రావుల అంకయ్య,రేవంత్‌రెడ్డి,పిడూరు సురేష్ మస్తాన్‌లు పాల్గొన్నారు.

## మహిళపై పెట్రోలు పోసిన వ్యక్తి అరెస్ట్

**మనుబోలు,అక్టోబర్7,ప్రభాతవార్త:** మండలంలోని రాజవోలుపాడువద్ద మంగళవారం మహిళ ముఖాన పెట్రోలుపోసిన వెంకటాచలం మండలం పలుకూరిపాళెం గ్రామానికి చెందిన పుట్టయ్యను అరెస్ట్ చేసినట్లు ఎస్.ఐ అజయ్‌కుమార్ తెలిపాడు.భాదితురాలి భర్త వెంకటేశ్వర్లు ఫిర్యాదుమేరకు ఎస్.ఐ వివరాలు వెల్లడించారు.తన భార్యను వేదిస్తు,వెంబడిస్తు ఆమెపైన కక్షపెంచుకొని పుట్టయ్య పెట్రోలు పోశాడని ఎస్.ఐ తెలిపాడు.ఆమెపై కక్షపెంచుకొని ఈపనిచేశాడని ప్రస్తుతం బాధితురాలు చెన్నై ఆసుపత్రిలో చికిత్స పొందుతుందని తెలిపారు.నిందితుడు పుట్టయ్యను శనివారం అరెస్ట్ చేసి కోర్టుకు హాజరుపరుచగ ఈనెల 19వరకు రిమాండ్ విదించినట్లు ఎస్.ఐ వివరించాడు.

## మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, కిషన్‌రెడ్డిలకు ధన్యవాదాలు తెలిపిన ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి



**నెల్లూరు అక్టోబర్ 7, ప్రభాతవార్త-వైద్యం** వేదగిరి లక్ష్మీనరసింహస్వామి ఆలయం కేంద్ర ప్రభుత్వ ప్రసాదం పథకానికి ఎంపికకు సహకరించిన భారతీయ జనతా పార్టీ నేత కిషన్‌రెడ్డి, మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు, దీపావెంకట్‌లకు తాను ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నానని తెలుగుదేశం పార్టీ రూరల్ నియోజకవర్గ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి తెలిపారు. శనివారం రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ నరసింహస్వామి కొండ ప్రాంత అభివృద్ధికి ఎంపిక కావడం నాకు ఎంతో సంతోషకంగా ఉందన్నారు. ఆ ఆలయ విశిష్టత, ప్రాముఖ్యతలు గురించి కిషన్‌రెడ్డి, వెంకయ్యనాయుడులకి వివరించి దానినిన కేంద్రం దృష్టికి తీసుకువెళ్ళడం జరిగిందన్నారు. కలియుగ దైవం శ్రీవేంకటేశ్వరస్వామి వైకుంఠం నుంచి తిరుమలకు వెళ్ళేటప్పుడు తొలిపాదం మోపిన ప్రాంతం వేదగిరని ఆయన చెప్పారు. ఆధ్యాత్మిక శోభ ఉట్టిపడేలా ఇక్కడ కోనేరు. గిరిప్రదక్షణ చేసే ప్రాంత అభివృద్ధి, దశావతారాల వద్ద అభివృద్ధి చేసేలా కేంద్రాన్ని కోరడం జరిగదిందన్నారు. నేను చేసే ఆ ప్రయత్నంలో భాగంగా కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, వెంకయ్యనాయుడు, దీపా వెంకట్, ఉషమ్మ, డిఫెన్స్ అడ్వయిజర్ గుండ్ర సతీష్‌రెడ్డి, ఆనాటి కలెక్టర్ కేవిఎన్ చక్రధర్‌బాబులు ఈ పథకం వచ్చేందుకు ఎంతగానో కృషి చేశారన్నారు. అలాగే నగరంలోన గణేష్‌ఘాట్, ఎన్టీఆర్ నెక్లెస్‌రోడ్డు, ఇరుకళల పరమేశ్వరి ఆలయం, బారాషాహిద్ దర్గాల అభివృద్ధి కోసం స్వదేశీ దర్శన్ పథకం ద్వారా రూ.100 కోట్లు మంజూరు చేయించాలని కిషన్‌రెడ్డిని కోరామన్నారు. నరసింహకొండ వెళ్ళే దారిలో పొట్టేపాళెం కలుజుపై బ్రిడ్జిని వీలైనంత త్వరగా పూర్తి చేయాలని వైసీపీ ప్రభుత్వాన్ని కోరుతున్నామని ఎమ్మెల్యే అన్నారు. స్వర్ణాల చెరువు వద్ద గణేష్‌ఘాట్, ఎన్టీఆర్ నెక్లెస్‌రోడ్డు అభివృద్ధి కోసం రూ. 16కోట్లతో అభివృద్ధి పనులకు టెండర్లు పూర్తి అయ్యాయని, కేంద్రం నిధులు ఇచ్చినా రాష్ట్ర ప్రభుత్వం నుండి అనుమతులు ఇవ్వలేదన్నారు. కాంట్రాక్టర్‌కి త్వరగా సాంకేతిక అనుమతులు ఇవ్వాలని కోరుతూ, నుడా అధికారులు కూడా లేఖ రాయడం జరిగిందన్నారు. దీనిపై ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన లేదని శ్రీధర్‌రెడ్డి అన్నారు. ఎన్నికల సమయంలో తప్ప మిగతా సమయంలో రాజకీయాలు వద్దని, ఎవరికైనా అభివృద్ధే ప్రధాన ధ్యేయంగా పనిచేయాలన్నారు. అలాగే క్రిస్టియన్ కమ్యూనిటీ హాల్, ముస్లిం షాదీ మంజిల్‌లకి కలిపి రూ.10కోట్లు విడుదల చేయాలని, దాంతోపాటు టీడీపీ హయాంలో ముస్లిం, దళితులు, గిరిజనుల పిల్లలకోసం గురుకుల పాఠశాలలో 95వాతం పూర్తి అయ్యాయని, మిగతా 5శాతం ఈ ప్రభుత్వంలో పూర్తి కాలేదన్నారు. అమంచర్ల సెజ్ కోసం 500ఎకరాలు పారిశ్రామికవాడ నిర్మిస్తే దాదాపు 10వేలమంది యువతకి ఉద్యోగాలు వస్తాయని వెంటనే రాష్ట్ర ప్రభుత్వం దాని నిర్మాణానికి ఫారెస్టు అధికారులు సాంకేతికంగా అడ్డుకుంటున్నారని దాని అడ్డుని తొలగించాలని కోరారు. దానికి దివంగత మంత్రి మేకపాటి గౌతమ్‌రెడ్డి పేరు పెడతామన్నారు. ఈ సమావేశంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి జన్ని రమణయ్య, జిల్లా అధికార ప్రతినిధి పఠాన్ సాబిర్‌ఖాన్, కనపర్తి గంగాధర్,హాజరత్‌నాయుడు, నూకరాజు మదన్‌కుమార్‌రెడ్డి,దినేష్‌రెడ్డి, షేక్‌ఛాన్‌బాష పాల్గొన్నారు.

## నారాయణను విమర్శించే స్థాయి అనిల్‌కి లేదు

**నెల్లూరు అక్టోబర్ 7, ప్రభాతవార్త-వైద్యం** తెలుగుదేశం పార్టీ మాజీమంత్రి పొంగూరు నారాయణను విమర్శించే అర్హత నగర ఎమ్మెల్యే అనిల్‌కమార్‌యాదవ్‌కి లేదని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి మండిపడ్డారు. చంద్రబాబు అక్రమ అరెస్టును ఖండిస్తూ మాజీ మంత్రి పొంగూరు నారాయణ ఆదేశాలతో, కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి ఆధ్వర్యంలో రిలేనిరాహార దీక్షలు జరుగుతున్నాయి, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం వేలకోట్లు దోచేసిన కేసుల్లో ఎ వన్ ముద్దాయివని ఇప్పటికే నీద ఎన్నోకేసులు ఉన్నాయన్నారు. నెల్లూరు నగరాన్ని అభివృద్ధి చేసింది నారాయణేనని గుర్తు చేశారు. ముద్దాయిలైన జగన్, అనిల్‌లు నారాయణ కాలిగోటికి కూడా సరితూగరన్నారు. రాష్ట్ర బీసీసెల్ ఉపాధ్యక్షుడు ధర్మవరసుబ్బారావు, నగర అధ్యక్షుడు మామిడాల మధు, రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి ముప్పాళ్ళ విజేతరెడ్డి, కాకర్ల తిరుమలనాయుడు, కప్పిర రేవతి, మొయినుద్దీన్, ఉచ్చి భువనేశ్వర్‌ప్రసాద్, బివి లక్ష్మి, పొత్తూరి శైలజ, కొమారి విజయమ్మ, నాగేంద్ర, కమ్మ కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్ష పోస్ట్ సర్వేని పరిశీలించిన కావలి ఆర్డీవో



**బిట్రగుంట, అక్టోబరు 7 ప్రభాతవార్త** బోగోలు మండలం జువ్వలదిన్నె సచివాలయం పరిధిలో నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష పోస్ట్ సర్వేని కావలి ఆర్డీవో శీనానాయక్ శనివారం పరిశీలించారు. పోస్ట్ సర్వే చేస్తున్న వాలంటీర్‌తో పాటు కొన్ని గృహాలకు వెళ్లి సర్వే జరిగిన తీరును పరిశీలించారు. ఆర్డీవో స్వయంగా రెండు గృహాలు సర్వే నిర్వహించి ఫోటోలు తీసి సబ్మిట్ చేశారు. ప్రభుత్వ పథకాలు, సర్వేల్లో నిరక్ష్యం చూపకుండా వాలంటీర్లు పనిచేయాలని సూ చించారు. ఆయన వెంట బోగోలు తహశీల్దార్ హేమంత్ కుమార్, పంచాయతీ కార్యదర్శి, విఆర్వో, సచి వాలయ ఉద్యోగులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

## కావలి ఎమ్మెల్యేని కలిసిన రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ ఛైర్మన్ శ్రీకాంత్ ఆచారి



**కావలి, అక్టోబరు 7 ప్రభాతవార్త** కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డిని ఆయన నివాసంలో శనివారం రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ ఛైర్మన్ శ్రీకాంత్ ఆచారి కలిశారు. ఈ సందర్భంగా విశ్వబ్రాహ్మణ సమస్యల్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. ఈ సమస్యల్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి తెలియజేసి పరిష్కరిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అనంతరం రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ ఛైర్మన్ శ్రీకాంత్ ఆచారిని ఎమ్మెల్యే సత్కరించారు. ఈ కార్యక్రమానికి తొలుత కావలి పట్టణ, మండల విశ్వబ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు పుత్తూరు సుధాచారి ఆధ్వర్యంలో విశ్వబ్రాహ్మణ భవనంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ ఛైర్మన్ శ్రీకాంత్ ఆచారి విశ్వబ్రాహ్మణుల సమస్యలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం కోశాధికారి అన్నవరపు శ్రీనివాసచారి, ప్రధాన కార్యదర్శి తళ్లం నరేంద్రాచారి, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## కావలిలో టిడిపి కాంతితో క్రాంతి కార్యక్రమం



**కావలి, అక్టోబరు 7 ప్రభాతవార్త** తెలుగుదేశం పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్‌ని నిరసిస్తూ తెలుగుదేశం పార్టీ కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు ఆధ్వర్యంలో శనివారం రాత్రి స్థానిక టిడిపి కార్యాలయం వద్ద కాంతితో క్రాంతి అనే కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాలేపాటి, టిడిపి శ్రేణులు పాల్గొని కొవ్వొత్తులు వెలిగించి శాంతియుత నిరసన చేపట్టారు. ఈ సందర్బంగా మాలేపాటి మాట్లాడారు. చంద్రబాబునాయుడు అక్రమ అరెస్ట్‌ని నిరసిస్తూ ఇటీవల ప్రజలు జగన్‌కు వినిపించేలా మోత మోగించారన్నారు. ఈ రోజు గుడ్డిగా ప్రవర్తిస్తున్న ప్రభుత్వానికి వెలుగులు చిమ్మేలా కొవ్వొత్తులతో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆరోగ్య సేవలపై కేంద్ర బృందం సర్వే



**సైదాపురం,అక్టోబరు 7, ప్రభతవార్త** మండలంలోని గిద్దలూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న ఒరేపల్లి గ్రామంలో ఆరోగ్య సేవలపై నేషనల్ ఫ్యామిలీ హెల్త్ సర్వే బృందం శనివారం సర్వే నిర్వహించారు. కేంద్ర బృందం టీమ్ లీడరుగా తులసి జ్యోతి ఆమెతో పాటు 8మంది సభ్యులతో ప్రతి ఇంటిని సందర్శిస్తూ జాతీయ ఆరోగ్య కార్యక్రమాలు, ప్రధానంగా వ్యాధి నిరోధక టీకాలు, టీబీ, లెప్రసీ, పలు వ్యాధులపై గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు అందిస్తున్న ఆరోగ్య సేవలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నోడల్ అధికారులు రాజయ్య, సుధాకరరావు, వైద్యులు శ్రీధర్, చరిష్మా, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబుపై అక్రమ కేసు పెట్టడం దుర్మార్గం



నెల్లూరు అక్టోబర్ 7, ప్రభాతవార్త-వైద్యం స్కిల్ డెవలప్‌మెంటుతో చంద్రబాబునా యు డు నిరుద్యోగ యువతకు సుమారు లక్ష మందికి ఉద్యోగాలు కల్పిస్తే మరో లక్షా పదిహేను వేలమందికి శిక్షణ ఇప్పించిన చంద్ర బాబుపై ఈ వైసీపీ ప్రభుత్వం అక్రమ కేసు పెట్టడం దుర్మార్గమని తెలుగుదేశం పార్టీ రూ రల్ నియోజకవర్గ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధ ర్‌రెడ్డి విరుచుకుపడ్డారు. శనివారం రూరల్ నియోజకవర్గ పరిధిలోని 36వ డివిజనులోని శాంతినగర్‌లో చంద్రబాబుకు సంఘీభావ మద్దతు సభ, కాంతిలో క్రాంతి కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా శ్రీధర్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఏ సర్వే చేసిని టీడీపీ, జనసేన కూటమితో టీడీపీ అధికారంలోకి వస్తుందన్నారు. వైసీపీకి ఘోర పరాజయం తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి దొడ్డవనేని రాజానాయు డు, జిల్లా అధికార ప్రతినిధి పఠా న్ సాబిర్‌ఖాన్, ఊరం దూరు సురేంద్ర బాబు, కనపర్తి గంగాధర్, రసూల్, పూడి ఆనంద్‌బాబు, నంది పాటి శ్యామ్, శశిధర్, చల్లా భాస్కర్, కుమార్ హరికు మార్, ఇజ్రాయెల్, మల్లిఖార్జున, సింహాచలం, నగిరి శేఖర్, మా రుతీ, గజరా నరే ష్,కా కాని మహేష్, పూ డిహితిష్, చంద్ర, బట్టా సుమన్, కరుణాకర్, బట్ట చైతన్య, జనార్ధన్ పాల్గొన్నారు.

వార్త
రిపోర్టర్స్ కావలెను
తెలుగు దిన పత్రిక రంగంలో అందరి మన్ననలు పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న వార్త దిన పత్రిక నందు విలేకర్లుగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ యువకులు కావలెను.
కావలసిన సెంటర్లు
నెల్లూరు నగరంలో... బారకాసు, కల్చరల్, సంతపేట, మరియు దగదర్తి, లింగసముద్రం మండలాలలో విలేకర్లు కావలెను.
మీ పూర్తి బయోడేటాతో వారంలోపు క్రింది చిరునామాలో సంప్రదించగలరు.
వార్త కార్యాలయం, ఎ.కె.నగర్, ఇండస్ట్రీయల్ ఎస్టేట్, నెల్లూరు.
సెల్ నెం: 7675867756